SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATTI
అంబికా కెమికల్ వర్క్స్, ఏలూరు. (ఆంధ్ర ప్రదేశ్)

ఆంధ్రపత్రిక

Regd H. No 506 FOUNDER PESOLA RAKA K. NAGESWARA RAO సంపుటం 56 సంచిక 182
విజయవాడ, శనివారం 4 - 10 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

నూర్జహాన్ సెంట్స్ కంపెనీ వారి
ఎగస్ట్రా స్పెషల్ సెంట్
ఆధునిక పరిమళ సమ్మేళనం
భారతదేశం అంతటా దొరకును
నూర్జహాన్ సెంట్స్ కంపెనీ... పిఠాపురం...

భారత్‌లో దౌర్జన్యకాండకు నిరసనగా గుహాఖాన నిరాహారదీక్ష

శుక్రవారం ఉదయం ప్రారంభం 3 రోజులపాటు కొనసాగింపు

దేశ పరిస్థితిపట్ల సరిహద్దు గాంధీ వ్యథ: గుజరాత్ అల్లర్లతో దీక్షకు సంబంధం లేదని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

భారతదేశంలో "అభివృద్ధి చెందుతున్న" దౌర్జన్యం, ద్వేషాలకు ప్రాయశ్చిత్తంగా ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేటి ఉదయం 7 గంటలకు కొద్దిసేపటి తర్వాత నిరాహార దీక్ష ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ దీక్షలో వుంటారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ రోడ్‌లోని 5 ఎ నంబరు భవనంలోని ఒక గదిలో సమాజ చేసుకున్న అనంతరం బాద్‌షాఖాన్ నిరశనవ్రతాన్ని ప్రారంభించారు. ఈ 5 ఎ నంబరు భవనంలో బాద్‌షాఖాన్ భారత ప్రభుత్వ అతిథిగా వుంటున్నారు.

గఫార్‌ఖాన్ దీక్ష గదిలోని దివాన్‌పై జపమాలతో వున్నారు. అక్కడే సేలంపుర శ్రీయుతులు యు.ఎన్. జేథర్, ఆర్.ఆర్. దివాకర్ ప్యారేలాల్, డాక్టర్ సుశీలా నయ్యర్ ప్రభృతులు కూర్చుని వున్నారు. బాద్‌షాఖాన్‌కు ఎదురుగా గోడకు గాంధీజీ చిత్రపటం వున్నది. ఆ పటం క్రింద వివిధ రకాల సుగంధ భరితమైన పువ్వులు మహాత్ముని సమర్పించబడి వున్నాయి.

80 సంవత్సరాల వయస్సు గల సరిహద్దు గాంధీని, దీక్ష ప్రారంభానికి ముందు వైద్యులు పరీక్ష చేశారు.

దీక్ష ప్రారంభమైన పిదప, పత్రికా విలేకరులను, ఫొటోగ్రాఫర్లను కొద్దిసేపు ఆ గదిలోనికి వెళ్ళనిచ్చారు.

బాద్‌షాఖాన్ వ్యక్తిగత, సమకాలీన లేఖ మాట్లాడుతూ, అహ్మదాబాద్‌లో గాని, గుజరాత్‌లోని మరో ప్రాంతంలో గాని జరిగిన సంఘటనలకు, తన దీక్షకు ఎలాంటి సంబంధమూ లేదన్నారు. దేశంలో సర్వత్రా వ్యక్తమవుతున్న దౌర్జన్యం, ద్వేషం పట్ల తాను వ్యథ చెందుతున్నానన్నారు.

ఈ సమస్యను గురించే గత జూన్‌లో కలకత్తాలో శ్రీమతి ఇందిరాగాంధి తన దగ్గరకు వచ్చినప్పుడు అక్కడ మాట్లాడినన్నారు. నేటికి దీక్షకు దీక్ష జరపాలన్న నిర్ణయాన్ని చాలా లోతుగా శ్రీమతి తీసుకొన్నానని బాద్‌షాఖాన్ అన్నారు.

"గత రాత్రి నేను ప్రసంగంలో ఎక్కడా కూడా గుజరాత్‌ను గురించిగాని, అహ్మదాబాద్‌ను గురించి కనీసం మాట కూడా మాట్లాడలేదు. మొత్తంమీద జరుగుతున్న సంఘటనల గురించి నేను మాట్లాడాను. ఈ దేశంలో దౌర్జన్యం పెరుగుతోందని, దాన్ని అణచివేయాలని నేను చెప్పాను" అని ఆయన అన్నారు. ఇలా అన్నప్పుడు ఆయన గొంతు గద్గదమయింది.

కొన్ని పత్రికలలో పడిన వార్తలగురించి ఆయన ప్రస్తావిస్తూ, మత సంబంధమైన సంఘటనలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేస్తున్నట్లు తాను చెప్పలేదన్నారు.

ఇందిరాగాంధి కాబూల్ వచ్చినప్పుడు 'భారతదేశంలో దౌర్జన్యం ఎందుకు పెచ్చరిల్లుతోంది? గాంధీజీ బోధించిన ఆచరించిన అహింసామార్గాన్ని భారత ప్రజలు ఎందుకు విడనాడారు ? అని తాను అడిగినప్పుడు,

మత సామరస్య సాధనకోసం శుక్రవారం ఉదయం 7 గంటలనుంచి తాను నిరాహార దీక్ష చేపట్టబోతున్నట్లు ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ గత రాత్రి ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

భారత ప్రజలలో నెలకొని వున్నదౌర్జన్య దోరణులు, పరస్పర విద్వేషం, తమత సంబంధమైన రాజకీయాలను నిరసనగా ఈదీక్ష చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

రామలీలా మైదానంలో గాంధి శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సభలో మాట్లాడుతూ ఆయన బాద్‌షాఖాన్ తన నిర్ణయాన్ని ప్రకటించారు.

తరువు పర్యటన చేస్తున్న నైద్యుల సలహాను త్రోసిపుచ్చి ఈ నిరశనవ్రతాన్ని ఆరంభిస్తున్నట్లు బాద్‌షాఖాన్ తెలిపారు.

బాద్‌షాఖాన్‌కు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. వైద్యులు నిన్న సలహా ఇచ్చారు. ఖాన్‌కు గత రాత్రి 16 అడుగుల ఎత్తైన వున్న ఒక వేదికపై ప్రత్యేకంగా అమర్చిన కట్టెలపై తీసుకువచ్చారు.

జాతిని సంచలితం చేసే చర్య: రాష్ట్రపతి వ్యాఖ్య

బాద్‌షాఖాన్ నిరాహార దీక్ష నిర్ణయం జాతిని సంచలితం చేసినదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు. ఖాన్ దీక్ష మన జాతీయతను మరింత గుర్తించడానికి ఒక హెచ్చరిక కాగలదు అని ఆయన చెప్పారు.

ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ గౌరవార్థం జరిగిన సభలో రాష్ట్రపతి భవనంలో జరిగిన నిరాహారదీక్షపై సభలో రాష్ట్రపతి ప్రసంగించారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారు, ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్, జేబీ నెహ్రూ మంత్రులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

బాద్‌షాఖాన్ భారతదేశం సంపాదించినటువంటి రాష్ట్రపతి భక్తుడని తెలిపారు. విజ్ఞత

(మిగతా 3 వ పేజీలో

కొఠారీసంఘం సేళ్ళఅమలుకు లభ్యమయ్యే ఆర్థిక సహాయం

ఈనెలారు జాతీయ అభివృద్ధి మండలి సభలో చెందంతో చర్చ: ముఖ్యమంత్రి పాటిల్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 3 : రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు కొఠారీ సంఘం సూచించిన వేతనాల స్కేళ్లను అమలు జరుపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నదనీ ఆర్థిక సహాయం గురించి రాష్ట్ర జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో కేంద్ర నాయకులతో చర్చిస్తామనీ, అ తరువాత ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల తరపున ఆంధ్ర కలుకున్న రాష్ట్ర సభా సభ్యులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి కోటేశ్వరరావు, ఎస్. టి. పి. పి. కూర్మా రావుగారు, జె. ఎం. రెడ్డి ప్రభృతులతో, కూడిన ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ అయారు ఆర్థికసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన గ్రాంట్లలో కొఠారీ సంఘం చేతనాల స్కేళ్ళను అమలు పరచడానికి కాబలిన కేంద్ర సహాయం చేర్చబడలేదని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకు ముందు రాష్ట్ర విధాన పరిషత్తులో ఉపాధ్యాయ సభ్యులు కొఠారీ సంఘ వేతనాల స్కేళ్లను ఉపాధ్యాయులకు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని గురించి చర్చించడానికి విరామ తీర్మానాన్ని ప్రవేశపెడించారు.

ఈ విషయంలో జరుగుతున్న జాప్యం వల్ల ఉపాధ్యాయులలో అశాంతి ప్రబలిపోతున్నదని, ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని వారు నొక్కి చెప్పారు.

విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రసంగిస్తూ, కొఠారీ సంఘం సూచించిన వేతనాల స్కేళ్ళ అమలు విషయం పట్టే మంత్రివర్గ సమావేశంలో చర్చకు వస్తున్నదని తెలియజేశారు.

అయితే ఆ మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకోవలసి వుంటుందని మంత్రి పాటిల్ అన్నారు. తమ విరామ తీర్మానాన్ని ఉపసంహరించుకొంటామని ఉపాధ్యాయ సభ్యులు వారించారు. మంత్రివర్గ సభ్యులుగా ఈ సమయంలో

మొరార్జీ దీక్ష విరమణ

లహ్మదాబాద్, అక్టోబరు 3 :— శ్రీ మొరార్జీదేశాయ్ పదకొండు రోజులుగా కొనసాగిస్తున్న తమ నిరాహారదీక్షను బుధవారం నిమ్మరసం త్రాగి నిన్న సాయంత్రం విరమించుకున్నారు.

గత కొన్ని రోజులుగా నగరంలో శాంతి, మత సామరస్యాల కోసం కృషి జరుపుతున్న వివిధ మతాధినేతల తరపున గీతా మందిరానికి చెందిన స్వామి జగదీశ్వరానంద్‌జీ శ్రీ దేశాయ్‌కి ఈ నిమ్మరసం గ్లాసు అందించారు.

గుజరాత్ విద్యా పీఠంలో ఏర్పాటైన ప్రార్థన సమావేశంలో శ్రీ దేశాయ్ తమ దీక్ష విరమించారు.

అంతకు ముందు శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ, అనేక మంది మరణానికి దారి తీసిన ఘటనలకు సంఘటనలకు ప్రభావితులైనందుకు తమ నిరసనగా నిరాహార దీక్ష చేపట్టినట్టు తెల్పారు. ఆ సంఘటనలు పిల్లికీ బాధ కలిగించినవి, సిగ్గుచేటు అయినవి కావడం చేత ప్రాయశ్చిత్తం చేసుకోవడం మినహా మరేమీ మార్గాంతరం లేక పోయిందన్నారు.

మన సమాజంలో తిరిగి ప్రవేశించిన మత విద్వేషమనే విషపు పురుగు తొలగించడాన్ని నిరసనగా తమ నిరాహారదీక్ష జరుపుతున్న ఈ పదహారు రోజులు ఆలోచిస్తున్నానని, గాంధిజీ ప్రబోధాలను మరిచిపోవడం బాధాకరమని శ్రీ దేశాయ్ అన్నారు.

20 సంవత్సరాల తరువాత మొదటిసారిగా సబర్మతి గాంధి స్మృతం భారత్‌లో జరుపుతున్న పండుగలు ప్రస్తావించి, మనం గాంధిజీ మార్గంలో నడవడమే బాధ్యతగా అంటూ వ్యక్తం చేశారు అని శ్రీ దేశాయ్ గద్గద స్వరంతో అన్నారు.

20 వేల మందికి పైగా జనం ఏకత్రమైన ఈ సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ అధ్యక్షత వహించారు. సమరంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడానికి పాటుపడుతున్న వివిధ మతాల అధినేతలు కూడా పాల్గొన్నారు.

అమెరికా అణ్యస్త్ర పరీక్ష

అంకొరేజ్, అలాస్కా, అక్టోబర్ 3: ఎలూషియన్ దీవులలో నిన్న అమెరికా ఒక పెద్ద అణ్యస్త్రాన్ని పేల్చింది. 40 సెకెండ్లు భూమి కుదుపుకొన్నది.

1.2 మెగావాట్ల సమానమైన ఈ సాధనాన్ని ఎత్తుకు 1124 కిలోమీటర్ల దూరంలో భూగర్భాన్ని ప్రయోగ కేంద్రంపైన పేల్చారు.

ముసుగు తాలూకా నక్సలైట్ల అరెస్టు

ఎల్విన్ పేట వద్ద కాల్పుల్లో నక్సలైట్ కాన్‌స్టేబిల్ మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3 : వరంగల్ జిల్లా ముసుగుతాలూకా నారాయణపురం పర్వతాలలో 10 మంది నక్సలైట్లను నిన్న పోలీసులు నిర్బంధించారని ఖమ్మం పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారం స్పష్టపరిచింది తెలుస్తున్నది.

వారిద్దరు సంచి రెండు ఎం. ఎల్. తుపాకులు స్వాధీనపరచుకున్నారు.

నారాయణపురం పర్వత ప్రాంతాలలో నక్సలైట్లు ఉన్నారని తెలిసి ముసుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఒక పోలీసు బృందం ఆ ప్రాంతంపై దాడిచేసింది. పోలీసులను చూచి నక్సలైట్లు కాల్పులు జరిపారు.

ఎల్విన్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని రామదుగూడెం వద్ద సాయుధ నక్సలైట్లతో లక్టోబర్ మొదటి తేదీన జరిగిన పోరాటంలో ఒక పోలీసు కానిస్టేబుల్, ఒక నక్సలైట్లు మరణించారని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారం స్పష్టపరిచి తెలుస్తున్నది.

పోలీసు బృందం దాడులు జరుపుతుండగా సాయుధ నక్సలైట్లు కాల్పులు జరిపారు. ఒక కానిస్టేబుల్‌కు గాయాలు స్పష్టమవుతున్నాయి. పోలీసులు ప్రతి కాల్పులు జరిపారు. ఫలితంగా ఒక నక్సలైట్ మరణించాడు. రెండు ఎం. ఎల్. తుపాకులు, తదితర సామగ్రి ఎదురు నక్సలైట్లు పరారయినారు. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గాయపడిన కానిస్టేబుల్ ఎల్విన్‌పేటకు తీసుకువెడుతుండగా దారిలో మరణించాడు.

రాష్ట్రంలో 3500 ఖైదీల విడుదల

గాంధీ శతజయంతి సందర్భంగా క్షమాభిక్ష

హైదరాబాద్, అక్టోబర్ 3.

గాంధీ శతజయంత్యుత్సవం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జైళ్లలోనూ వున్న జైళ్ళనుంచి సుమారు 3500 మంది ఖైదీలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది.

ఇంకా 7500 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి విడుదల చేయగలదని తెలియ వచ్చింది.

మిగతా ఖైదీలకు నిన్న విడుదలయిన వారు సెలవు.

లంబ్రపదేశ్ రాజధాని హైదరాబాద్ లోనూ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ గాంధి జయంతి సందర్భంగా నిన్న ప్రజలు నిరశన వ్రతాలు, ప్రార్థనలు, సమావేశాలు నిర్వహించారు.

రాష్ట్ర వ్యాప్తంగా వున్న సాంఘిక సంక్షేమ పాఠశాలలోని హరిజన విద్యార్థులకు బట్టల్కొరకు 15 రూపాయలు చొప్పున చేసి దుస్తులు బహూకరించారు.

గాంధి శత జయంత్యుత్సవ సంఘం హైదరాబాద్ నగర కమిటీ వారు నిన్న ఏర్పాటు చేసిన బహిరంగ సభలో దేశ సమైక్యత ప్రదేశిక సమగ్రత, సార్వభౌమత్వాలను పరిరక్షించ గలమని ఎన్ని కష్టాలు ఎదురైనా కూడ, మత, ప్రాంతీయ తత్వాలను గాంధేయ మార్గంలో ప్రతిఘటిస్తామని శపథం చేశారు.

నగరంలో గాంధి శత జయంత్యుత్సవాలను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ప్రారంభోత్సవం జరిపారు.

ప్రజలు, గాంధిజీ జూబిలీ 18 అంశాల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరిపి దేశాన్ని సౌభాగ్యవంతం చేయాలనిందిగా గవర్నర్ ఉద్బోధించారు.

గాంధిజీ రచనలను, ఆత్మకథను మళ్ళీ చదివి తీరాలి. పాఠ్య గ్రంథంగా ప్రవేశపెట్టాలని అయన సూచించారు.

స్వాతంత్ర్యం లభించి 21 సంవత్సరాలు గడిచినా గాంధిజీ కలలుగన్న సమాజాన్ని మన దేశంలో నిర్మించుకోలేక పోయామని, ఇప్పటి నుంచి అయినా గట్టిగా కృషి చేయాలని కోరారు.

బాపూజీ దివ్యస్మృతికి ప్రపంచ దేశాల నివాళి

జాతీయ విమోచనోద్యమ చరిత్రలో యుగపురుషుడని, నాయకుల జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

యుద్ధాలతో, కలహాలతో సతమతమయిపోతున్న ప్రపంచానికి, అహింసాసిద్ధాంతంతో దారి చూపించిన మహాత్ముని దివ్యస్మృతికి యావత్ ప్రపంచం గాంధీజీ శతజయంతి ఉత్సవం సందర్భంగా నిన్న ముక్త కంఠంతో నివాళులు అర్పించింది.

ఈ నాటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి గాంధీజీ బోధలు ఆచరణీయమని పలువురు సర్వప్రతినిధి సభలలోను, మాస్కో పారిస్, టోక్యో, నైరోబీ మొదలైనచోట్ల జరిగిన సభలలోను, ప్రముఖులు ఉద్బోధించారు.

గాంధీజీ సిద్ధాంతాలు ఈనాటి ప్రపంచ సమస్యలకు కూడా చక్కని పరిష్కార మార్గాలని సమితి సర్వప్రతినిధి సభలో అధ్యక్షులు బిన్ బ్రూక్స్ పేర్కొన్నారు.

జాతీయ విమోచనోద్యమ చరిత్రలో గాంధిజీ శతపురుషుడని మాస్కో సభలో జోహార్లర్పించారు.

ప్రపంచభాగ్యదేయాన్నీ పరిర్చదిద్దిన మహాత్ముడని కొలంబో సభలో మహాత్మునికి నివాళి అర్పించారు.

మాస్కోలో

మాస్కో, అక్టోబర్ 3 : మహాత్మాగాంధి శత జయంతి ఉత్సవాన్ని పెద్ద ఎత్తున జరపడం ద్వారా, భారత్‌తో సమైక్య సంబంధాలను అభివృద్ధి పరచుకోవాలన్న తమ ఆసక్తిని సోవియట్ ప్రజలు వ్యక్తం చేస్తున్నారని సోవియట్ విదేశీ మైత్రి సంఘం అధ్యక్షుడు శ్రీ నీనాపోపోవా నిన్న ఇక్కడ ప్రకటించారు.

గాంధీజీ జయంతి సందర్భంగా మాస్కోలో జరిగిన సభలో శ్రీ పోపోవా పై విధంగా చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోను, ప్రపంచ చరిత్రలోను గాంధిజీ నిర్వహించిన పాత్ర పట్ల తన్మయత్వం చెందుతున్న అవగాహనను ఆయన వివరించారు.

ఈ సభకు సోవియట్ ఉపాధ్యక్షుడు శ్రీ కులత్స్, ఉప ప్రధాని శ్రీ సింషిత్స్, జాతీయ సభ అధ్యక్షుడు శ్రీ పాలిస్కీస్, ఉప విదేశాంగ మంత్రి శ్రీ సెమియోనోవ్, మొదలైన ప్రముఖులు హాజరయ్యారు.

గాంధిజీ శత జయంతి ఉత్సవ సంఘ అధ్యక్షుడు ప్రాచ్య సంస్కృతి అధ్యయన సంస్థ అధిపతి శ్రీ గుర్యేవ్ మాట్లాడుతూ, మహాత్మాగాంధి ప్రముఖ రాజనీతిజ్ఞ, తత్వవేత్త, వేదాంతి, రాజకీయ నాయకుడని కొనియాడారు.

భారతీయ సాంఘిక ఆలోచన చరిత్రలోను జాతీయ విమోచనోద్యమం చరిత్రలోను గాంధిజీ పేరు ఒక యుగాన్ని సూచిస్తున్నదని ఆయన అన్నారు.

భారతీయ రాయబారి శ్రీ డి. పి. ధార్ గాంధి శత జయంతి ఉత్సవ నిర్వహణా విజయం, సాధించిన నిర్మాణ సంస్థాగత అభివృద్ధి గురించి వివరించారు.

ఈ ఉత్సవాలు భారత్‌లో జరపదలచిన లెనిన్ శత జయంతి ఉత్సవాలు, భారత్—సోవియట్ మైత్రి, సహకారాల పటిష్టతకు ఎంతగానో దోహదం చేయగలవని ఆయన అన్నారు.

సభ జరిగిన హాలు క్రిక్కిరిసిపోయింది. కిర్గిజియాలోని ఫ్రంజాలోను, తుర్కిక్లోని యాలోని ఆష్కాబాద్‌లోను పెద్ద పెద్ద సభలు జరిగాయి. అక్కడి కార్మికులు జాతీయ ఆభరణాల చట్టంలో మహాత్ముని చిత్రపటాన్ని తయారు చేశారు. భారత ప్రజలకు దీనిని బహూకరిస్తారు.

గాంధి శత జయంతి సందర్భంగా భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి సోవియట్ అధ్యక్షుడు పోడ్గార్నీ పంపిన సందేశాన్ని మాస్కో పత్రికలు నిన్న మొదటి పుటలలో ప్రముఖంగా ప్రచురించాయి.

పారిస్‌లో

పారిస్ పరిమత సహనం, శాంతియుతంగా వివాదాల పరిష్కారం, ప్రజా పోరాటాన్ని అహింసాయుతంగా ప్రతిఘటించడం మొదలయిన వాటికి సంబంధించి గాంధిజీచేసిన బోధనలకు నేటి ప్రపంచం కూడా చాలా ప్రాముఖ్యం వున్నదని పారిస్‌లోని భారత రాయబారి శ్రీ ద్వారకానాథ్ చటర్జీ గురువారం నాటి రాత్రి పారిస్‌లో జరిగిన సభలో చెప్పారు.

గాంధిజీ శత జయంతి సందర్భంగా ఏర్పాటయిన సభలో శ్రీ చటర్జీ ప్రసంగిస్తూ ప్రపంచానికి నేడు దౌర్జన్యం నుంచి ప్రత్యేకంగా అణ్వస్త్ర యుద్ధంనుంచి ముప్పు ఏర్పడిన సమయంలో మహాత్ముని ఆదర్శం ఒక భారత దేశానికేకాకుండా మొత్తం మానవాళికంతటి ముఖ్యమయినదనీ అన్నారు.

శ్రేయి ఉత్సవ నిర్వహణ సంఘం అధ్యక్షుడు ఆచార్య అనవర్ కాబ్‌మాట్లాడుతూ, అహింసా సిద్ధాంతాన్ని సాంఘికంగా, రాజకీయంగా వర్తింపజేయడం, వ్యక్తిరంగం నుంచి ఉమ్మడి నైతిక రంగానికి దీనిని మార్చడం మహాత్ముని విజయానికి కీలక మన్నారు.

నైరోబీలో

నైరోబీ : వర్ణ, మత, జాతి విద్వేషాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలందరినీ ఒక తాటిపై నిలబెట్టడానికి మహాత్మాగాంధి, అధ్యక్షుడు కెన్యాట్టా చేసిన కృషి యావత్ ప్రపంచానికి ఎంతో ఉత్తేజకరమైనదని కీన్యా ఉపాధ్యక్షుడు శ్రీ దేవిడ్ అరప్ మోయా నిన్న ఇక్కడ అన్నారు. గాంధిజీ జయంతి సంబంధంగా నైరోబీ సేవాదళ్‌లో ఏర్పాటు చేసిన సర్వోదయ గాంధి ప్రదర్శనను శ్రీ మోయా ప్రారంభోత్సవం చేస్తూ మహాత్ముని లోపాలు భారత ప్రజలను నుంచి తొలగించాయన్నారు. ఒక సందేశపత్రంలో మహాత్ముని ఆలోచనలు ఉద్దేశించి మహాత్మా గాంధి వ్యవస్థకేకాదనని ఆయన మాటలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం నివాళి అర్పించే సమర్థవంతమైన మార్గమని శ్రీ మోయా అన్నారు.

ఆమ్‌స్టర్‌డామ్

ఆమ్‌స్టర్‌డామ్ : మహాత్మాగాంధి శత జయంతి సందర్భంగా ఇక్కడ జరిగిన సభకు హాజరయిన ప్రజలందర్నీ ప్రపంచ విద్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీ దేవిడ్ గురు నారాయణ నాటర్జా పారిస్‌లో జరిగిన సభలో చెప్పారు.

గాంధిజీ శత జయంతి సందర్భంగా ఏర్పాటయిన సభలో శ్రీ పాలిస్కీస్, ఉప విదేశాంగ మంత్రి శ్రీ సెమియోనోవ్, మొదలైన ప్రముఖులు హాజరయ్యారు.

గాంధీజీ ప్రబోధాల ఆచరణ ప్రధానం

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల ఉద్బోధ: రామలీల మైదానంలో అఖిలపక్ష సభ

న్యూఢిల్లీ, అక్టోబర్ 3:

దేశంలో సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడానికి, మత సామరస్యాన్ని రక్షించి, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఒక్క మనిషిలా కృషి చేయవలసిందని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గాంధి శత జయంతి ఉత్సవాలలో భాగంగా నిన్న సాయంత్రం రామలీల మైదానంలో ఏర్పాటైన అఖిలపక్ష స్మారక సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఈ విజ్ఞప్తి చేశారు. సభకు రెండు లక్షల మందికిపైగా జనం వచ్చి అన్ని రాజకీయ పక్షాల అధినాయకులు, "జరిపండు గాంధి" బాగ్ అబ్దుల్ గఫార్‌ఖాన్ జాతి పితకు సమర్పించిన శ్రద్ధాంజలిని విన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజపాయి సహా దాదాపు యాభైమంది వక్తలు మహాత్ముని ప్రబోధాలను మనం నిజంగా అనుసరిస్తే సమృద్ధి లేదనీ కలుగజేసేందుకు హృదయ పరిశీలనం అవసరమవుతోందని ప్రజలనుద్దేశించారు.

అహమ్మదాబాద్‌లోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలోనూ ఇటీవల సంభవించిన దౌర్జన్య దుర్ఘటనలు, దహనకాండ పట్ల వారు వివరం వ్యక్తం చేశారు.

గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారత దేశానికి విచ్చేసిన బాద్షాఖాన్‌కు రాష్ట్రపతి, ప్రధాని మంత్రి, ఇతర రాజకీయ పక్షాల ప్రతినిధులు ఆదరపూర్వకమైన స్వాగతం ఇచ్చి భారత ఉపఖండానికి స్వాతంత్ర్యం సమకూర్చింది పెట్టడంలో ఆయన జరిపిన కృషిని స్మరించారు.

స్వాతంత్ర్యోద్యమ మహాయోధుడు, గాంధిజీ ఆప్తుడైన సహచరుడు అయిన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ఈ నాడు మన మధ్య ఉండటం మన మహాదృష్టమని రాష్ట్రపతి అన్నారు.

గాంధిజీ సందేశం ప్రభావం కేవలం భారత దేశానికే పరిమితం కాదనీ, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సంభవించిన అది ప్రభావితం చేసిందనీ శ్రీ గిరి ఉద్ఘాటించారు. "అయితే మన దేశంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక విముక్తి సాధనకు శాంతి దూత, అహింసావాది అయిన ఆ మహనీయుని నాయకత్వం అభించడం మన అదృష్టం" అని ఆయన వివరించారు.

గాంధిజీ పిలుపు విని లక్షలాది ప్రజలు ఎలా ముందుకు వచ్చి, స్వాతంత్ర్య సాధనకు మహత్తరమైన త్యాగాలను చేసింది రాష్ట్రపతి జ్ఞాపకం చేశారు. ఆ త్యాగాలు దేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఉజ్వలమైన అధ్యాయాలుగా ప్రపంచం గలదని కూడా ఆయన అన్నారు.

భారత ఉపఖండానికి స్వాతంత్ర్యం చేకూర్చి పెట్టినందుకు గాంధిజీ అశేషులందరి యావత్ మానవ జాతి గ్రేయస్సు పట్ల ఆయన ఆకాంక్షి చూపారని రాష్ట్రపతి అన్నారు. "గాంధిజీ ప్రపంచ పౌరులు ఆదరువల్లనే ఈ నాడు స్వాతంత్ర్యం పొందిన పెక్కు దేశాల ప్రజలు ఆయన నుంచి ఉత్తేజం పొందారు." అని కూడా శ్రీ గిరి అన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ గఫార్‌ఖాన్‌కు స్వాగతం చెబుతూ చాలా కాలం తరువాత శ్రీ గఫార్‌ఖాన్‌కు స్వాగతం చెప్పే అవకాశం భారత ప్రజలందరికీ కలిగిందన్నారు.

ఇటీవల దేశంలో చెలరేగిన దౌర్జన్య కాండపట్ల విచారం వ్యక్తం చేస్తూ, కర్నాటక ప్రాంతంలో పర్యటించి ప్రజలను చెప్పగోదుతూ ప్రసంగాలు చేసిన వారిని శ్రీమతి గాంధి విమర్శించారు. జాతిపిత ప్రబోధాలు అనుసరించవలసిందిగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, ఆనంద కుమారస్వామి రాధాగారు భక్తి గీతాలు గానం చేయడంతో సభ ప్రారంభమైనది. నగర పాలక సంస్థాధ్యక్షుడు శ్రీ హన్సరాజ్‌గుప్తా, శ్రీ గఫార్‌ఖాన్‌కు పుష్పగుచ్ఛం చేశారు.

చదువుపై శ్రద్ధ సమర్పించాలి

విద్యార్థులకు ప్రధాన హితవు

మద్రాసు, అక్టోబరు 3

విద్యార్థులు తమ చదువు పై శ్రద్ధాసక్తులను పెంపొందించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ రాగానే సమావేశాశ్రయంలో సిద్ధప్తి చేశారు.

ప్రధాని శ్రీమతిగాంధి నేడిక్కడకు తమిళనాడులో మూడురోజుల పర్యటనకు నిమిత్తం ప్రత్యేక విమానంలో వచ్చారు.

ఆమెకు విమానాశ్రయంలో తమిళనాడు గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ వారి సతీమణి, ముఖ్యమంత్రి కరుణానిధి, శ్రీ కె. కామరాజ్ ప్రభృతులు స్వాగతం యిచ్చారు. ఇంకా కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు పి. వి. స్వామినాథన్, మాజీ అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఎమ్. భక్తవత్సలం, టి. టి. కృష్ణమాచారి ముఖ్యులు వున్నారు.

ఎమ్మెమెంటి విద్యార్థులు బారులు ప్రధాని పర్యటనలో వ్యక్తం చేస్తారు. ప్రధాని రాజకీయేతర కారులో వెళ్ళారు. ఆమె రేపు లయోలా కళాశాలకు బయలుదేరి కోయంబత్తూరు, ఎర్నాకుళం, తిరువనంతపురం వెళ్తారు.

అక్టోబర్ 5 వ తేదిన తిరిగి మద్రాసు వస్తారు.

పాండిచ్చేరి ప్రధాని ఎం. పి. తేవరాజ్ ప్రత్యేక

(మిగతా 2 వ పేజీలో)

(మిగతా 6 వ పేజీలో)

సమైక్యరాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగడం కష్టం

శాసనసభలో శ్రీ అప్పన్న స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 3: తెలంగాణ పరిస్థితులపై ఎనిమిదవ రోజున శుక్రవారం 29 క్రితి ప్రసిద్ధి వారుగుడు శ్రీ అప్పన్న సమాధానం ఇస్తూ, ప్రజలలో ఛిద్రమైన పెట్టుబడి, పన్ను మరియు పెట్టుబడులలో సమైక్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగడం దుస్తరమనే అభిప్రాయం పెరుగుతోందని తాను గ్రహించానని తెలిపారు. ప్రభుత్వం ఎలుగెత్తి చెబుతున్న సత్యాలు తీసుకున్నా, అందు తాను జక్కడెట్టి కొనసాగడానికి అభిమాన పక్షం ఎంత ప్రయత్నించినా ప్రజల సమస్య పరిష్కారం కావాలని, అనేక సమస్య తెలంగాణా ప్రజలకు, ఆంధ్రులలో నిశ్చితం భారీగా పోసింపబడుతోందని పునః శ్రీ అప్పన్న అన్నారు.

ఎక్కడ చూసినా కేవలం ఇద్దరూ చిన్న రాష్ట్రం అనేవుంది కోసం కొనసాగిన వారం అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకున్న ప్రయత్నే, ఆంధ్రప్రదేశ్ అన్నది కృతకంగా ఒక రాష్ట్రంగా ఉన్నదని ఇంతవున్న రెండు ప్రాంతాలు విడిపోయి, రెండు రాష్ట్రాలుగా నిర్మితే ఉపయోగకరం శ్రేయస్కరంగా నడుస్తుందని అభిప్రాయపడ్డారు అని శ్రీ అప్పన్న అన్నారు.

సూర్యాస్త్ర కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. నరసింహారెడ్డి, కంటర్ సభ్యుడు అవేశంతో ప్రసంగించి, నరసింహను సంగ్రహ ముగ్ధులుగా పరిశీలించి, ప్రజలకు సంగ్రహ ముగ్ధులుగా పరిశీలించి, ప్రజలకు తెలియజేయడానికి రాయలసీమలోనూ, ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ హరిచంద్ర కుమార్ పాల్గొన్నారు.

శ్రీమతి గాంధి అధ్యక్షోపన్యాసం చేస్తూ "ఫలా గొప్ప వ్యక్తి అయిన శ్రీ బాబ్ పాపు నేడు రాజధాని నగరంలో ఉండడం భారత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.

గాంధిజీ శ్యాంలో అత్యంత ప్రతిభావంతులైన బాబ్ పాపుకు యావత్ దేశం స్వాగతం పలుకుతున్నదని ప్రధాని అన్నారు. సుదీర్ఘ పార్టీ సభ్యులు మిన్నుముట్టాయి.

"గాంధి దర్శనం ను గురించి ప్రస్తావిస్తూ, గాంధిజీ అంటే ఏమిటో ప్రజలకు తెలియజెప్పడానికి ఈ ప్రదర్శన ఉద్దేశించబడింది ప్రధాని అన్నారు. కాని గాంధిజీ గొప్పతనం పరిశీలించి దశాబ్దాలు గడిచిన తర్వాతనే గుర్తింపునకు రాగలదని ఆమె చెప్పారు.

మహాత్మునికి రష్యా శ్రద్ధాంజలి

భారతమాత రత్న గొప్ప పుత్రులలో గాంధిజీ ఒకరని, ప్రపంచ చరిత్రలో అయిన విశిష్టమైన వ్యక్తి అని పేర్కొంటూ, గాంధిజీ శతజయంతి సందర్భంగా మొన్న మహాత్మునికి నివాళులు అర్పిస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

శతజయంతి సందర్భంగా మొన్న మాస్కోలోను, వివిధ రిపబ్లిక్‌ల రాజధానులలోను సభలు, మహాత్ముని వ్యక్తిత్వం, తత్వాలపై శాస్త్రీయమైన చర్చలు జరిగాయి.

ఆయన తత్వాలకు పతాక పన్నివేశంగా మొన్న రాత్రి ఒక సభ, నిన్న ప్రాచ్యదేశాల విద్యాలయ అధ్యయన సంస్థలో సదస్సు నిర్వహించబడినవి.

మహాత్ముని జీవిత చరిత్ర వ్రాసిన శ్రీ టెండుల్కర్ ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి నిన్న ఇక్కడకు రాగలరని భావించబడుతున్నది.

రాష్ట్రపతికి పోప్ వారి సందేశం

శాంతి, మానవాళి మధ్య ప్రేమల ఉన్నత దర్శనాల ఆచరణ దిశగా ప్రపంచ ప్రజలను గాంధిజీ బోధలు ఇనుముంటు కూడా నడిపించగలవని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి పంపిన సందేశంలో పోప్ పాల్ పేర్కొన్నారు.

ఆయన చేసిన కృషి, చూపిన మార్గం పూర్తిగా ఫలప్రదం కావడానికి, ఆయన తరంవారి పీడ, ఈ నాటి తరంమీద ముద్ర వేసినవని పోప్ పాల్ వివరించారు.

అలాంటి నాయకుని తట్టుకుని భారత్ గర్వించడం న్యాయమేనని, ఆయన ప్రభావం ఇకముందు కూడా కొనసాగుతుండడం నిస్సందేహమని పోప్ పాల్ చెప్పారు.

రంగూన్‌లో చిత్ర ప్రదర్శన

మహాత్ముని తొలి జీవితం, స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యానంతరం ఆయన కృషిని వివరించే 5 వందల ఛాయాచిత్రాల ప్రదర్శనకు బర్మా సమాచార శాఖ డైరెక్టర్ రెప్టినెంట్ కల్నల్ కోలే మొన్న రంగూన్‌లో ప్రారంభోత్సవం చేశారు.

"గాంధీ దర్శన్" పథకానికి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: [illegible] ఈ సంవత్సరంలో భారతదేశం సర్వాంగాల ప్రదర్శనలతో అత్యుత్తమ ప్రదర్శనగా నిర్వహించిన "గాంధీదర్శన్" ప్రదర్శన [illegible] ప్రారంభోత్సవం జరిగింది.

[illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] ఆంధ్రులు [illegible] ఆంధ్రులు [illegible] ఆంధ్రులు

నెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
నెల్లూరు-3.

స్పిన్నింగ్ మాస్టరు ఒకరు వెంటనే కావలెను

అర్హతలు పన్నెండు నం (60s to 100s) కెపాసిటీగల స్పిన్నింగ్‌మిల్లులో కనీసము పదిసంవత్సరముల అనుభవము పొందియుండవలెను. అభ్యర్థుల 40 సంవత్సరములంతకు వయసువారై యుండి కనీసము బి.యస్సి (టెక్స్‌టైల్సు) అర్హత కలిగియుండవలెను. ఎన్నికైన అభ్యర్థులు ప్రొడక్షన్, మేనేజిమెంటు మరియు యిల్లును పేర్చుతేము, పాడుపూగా నిర్వహించవలసిన బాధ్యతలు వహించవలెను.

పూర్తి వివరములతో ఈ క్రింది సంతకపుదారునికి 15 అక్టోబరు 1969 లోగా దరఖాస్తులు పంపవలెను.

(సం) ఎం వి రమణరావు,
మేనేజింగ్ డైరెక్టరు
ది నెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, నెల్లూరు — 3.

జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్, పాండిచ్చేరి-6

ఈ క్రింది ఉద్యోగములకు భారత పౌరుల నుంచి, సిక్కిం, నేపాల్, భూటాన్ పౌరుల నుంచి, 1—1—1962కుపూర్వము భారతదేశంలో శాశ్వత నివాసము కోరుతూ వచ్చిన టిబెట్టు కాందిశీకుల నుంచి, భారతీయ, కైయుండి, పాకిస్థాన్, బర్మా, సిలోన్, తూర్పు ఆఫ్రికా దేశములైన కెన్యా, ఉగాండ, యున్నైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా నుంచి ఇండియాకు వలసవచ్చిన వారినుండి దరఖాస్తులు 20 అక్టోబరు 1969 వరకు ప్రిన్సిపల్‌వారు స్వీకరించెదరు. దరఖాస్తులు సిద్ధపరచుకొని వయసు, అర్హతలు, అనుభవము వగైరా వివరములతో స్వహస్తముతో వ్రాసిన యోగ్యతా పత్రము, ప్రస్తుతం ఉద్యోగములో వుంటే, పై అధికారి నుంచి సరియైన పత్రముతో దాఖలు చేయవలెను. గడువు పొడిగించుట గాని, ప్రత్యేక సందర్భములలోనూ, షెడ్యూలు కాలములు వారికిని పొడిగించబడును. పరిపక్వత అభ్యర్థుల స్వంత బాధ్యతపై ఇంటర్వ్యూకు పిలవకపోవుట. ఉద్యోగములు తాత్కాలికమైనవి. నిబంధనలు మేరకు కలుపుబత్తెము చెల్లించబడును. (1) పర్మనెంట్ స్టాఫ్ నెలసరి:—జీతం: రు. 130—5—175—ఇ బి—6—205—7—212—ఇబి—7—240. అర్హతలు (ముఖ్యముగా) మెట్రికులేషన్, ఫార్మసీలో డిప్లొమా వయసు : 18 నుంచి 25 సంవత్సరములు. ఒక భారీ షెడ్యూలు పనులు మాత్రము చేయాలుంటుంది. (2) బయోకెమిస్ట్ రీసర్చ్ : జీతం నెలకు రు. 130—5—175—ఇబి—6—205—7—212. అర్హతలు : (ముఖ్యముగా) (1) మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను. (2) బేసిక్ మెడికల్ లేబొరేటరీ టెక్నిషియన్ (సి. ఆర్. ఐ ఆఫ్ మద్రాసు స్టేట్) సర్టిఫికేటును లేక సమాన పరీక్షను ఉత్తీర్ణులై యుండవలెను, ఉండతగినవి : (1) కంటక్ట్రీషియన్ సైన్సు, లేక బి. ఎస్. సి. ఉత్తీర్ణులై యుండుట (2) ఎక్స్‌రే డిపార్టుమెంటులో మూడు నిండ్ల అనుభవము, వయసు : 22—30 సంవత్సరములు.

davp 550(58)/69

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గోదావరి వాలీ సర్కిల్ నం. 3,
రాజమండ్రి, తణుకు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా, కిరీటనగర్ (ఆం. ప్ర.)
పెండరు ప్రకటన నం. జి.ఎ.సి. III/1/69-70

సీలు వేయబడిన పెండర్లు, కిటికీరు అయిన కంట్రాక్టర్లునుండి మరియు ప్రసిద్ధి పొందిన కంపెనీలనుండి ఈ దిగువ వివరాలకు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	పనియొక్క అంచనా	దరావతు సొమ్ము	పెండరు ప్రతుల వెల	పనిపూర్తి చేయుటకు నియమిత అవధి
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1.	సీలంపాడు ప్రాజెక్టు దగ్గర కాలువ త్రవ్వుట మరియు మట్టి కట్టలు వేయుట.	రు.	రు.	రు పై.	
	అ) కాలువ కి. మీ. 68.39 నుండి 68.795 (మైలు 42/4 నుండి 42/6) వరకు	6,32,000	15,800	32-00	18 నెలలు
	ఆ) కాలువ కి.మీ. 68.795 నుండి కి.మీ. 69.200 వరకు (మైలు 42/6 నుండి మైలు 43/0 వరకు)	11,23,000	28,075	32-00	18 నెలలు
	ఇ) కాలువ కి.మీ. 69.200 నుండి కి.మీ. 69.605 వరకు (మైలు 43/0 నుండి మైలు 43/2 వరకు)	9,19,000	22,975	32-00	18 నెలలు
	ఈ) కాలువ కి.మీ. 69.605 నుండి కి.మీ. 70.010 వరకు (మైలు 43/2 నుండి మైలు 43/4 వరకు)	7,56,000	18,900	32-00	18 నెలలు
	ఉ) కాలువ కి.మీ. 69.605 నుండి కి.మీ. 70.010 (మైలు 43/4 నుండి మైలు 44/0) వరకు.	6,13,000	15,325	32-00	18 నెలలు

1. పైన సూచింపబడిన పెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీయరు, పి.డబ్ల్యు.డి, జి.పి.సి. నం. 3, రాజమండ్రి కాలనీ, పిమ్మట జగిత్యాల, జిల్లా కరీంనగర్ వారికి 6—11—69 పనిదినాలు గంటలు 3-00 మూడు గంటల వరకు తీసుకొనబడి, అదే రోజు సాయంకాలం గంటలు 3-30 మూడుగంటల ముప్పావు నిముషములకు తెరవబడును. పెండరు ప్రతులకొరకు తగులబడు అర్జీ పత్రములు, పెండరు ప్రతులకై మూల్యము చెల్లించియున్నవి లేక పనిముగ్గురు చేసిన రసీదులో జతపరచబడినవి నేడు 10-10-69 వరకు స్వీకరింపబడును. పెండరు ప్రతుల మూల్యమును చెల్లించని లేక నియమిత అవధి గడచిన తదుపరి లేక వివరపత్రములు స్వీకరింపబడవు.

2. పెండరు పత్రములు సూపరింటెండింగ్ ఇంజనీయర్ పి.డబ్ల్యు.డి. జి.పి.సి. నం. 3 రాజమండ్రి వారి ఆఫీసు నందు, ఆఫీసు పనివేళలు దినములలో చూడవచ్చు. పెండరు షెడ్యూలు 15-10-69 తేది నుండి పని చేయబడును. పైన సూచింపబడిన పత్రములు ఈ దిగువ పంతకము చేయువారి కార్యాలయమునుండి పొందగలరు. ఒకటే ప్రత్యేకముగా వివరి చేసితేనూ, పెండరు ప్రతులు పోస్టుద్వారా పంపబడవు. అటుల పొందవలసి వచ్చిన అదనముగా రూ. వాలుగు (4-00) పెండరు ప్రతుల వెలతో కట్టవలసియుండును. పెండరు ప్రతుల పరియైన వివరము అందజేసియుండు లేక అగునట్లు పంపు నిమిత్తమునను ఈ దిగువ పంతకము చేయువారి కార్యాలయాధికారికి చెల్లాటి బాధ్యతయుండదు. పెండరు ప్రతులకొరకు చెల్లించిన డబ్బు టెండరు పరిస్థితులలోనైనను తిరిగి చెల్లించబడదు.

3. సూపరింటెండింగ్ ఇంజనీయరు జి.పి.సి. నం. 3 రాజమండ్రి కాలనీ జగిత్యాల వారు యోగ్యతను లేక మొత్తము పెండరులైన, వానిలో కొంత భాగమైన లేక సర్వము ఆయన కారణము నిరాకరించుట త్రోసివేయుట అధికారము కలిగియున్నారు.

4. పైన సూచింపబడిన నియమిత ధరావత్తు లొక్కటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు ఇర్రిగేషన్ డివిజన్ జగిత్యాల ధరావతులాగా వారి పేరిట రిజర్వ్ బ్యాంకింద కట్టవలెను. ధరావత్తు సొమ్ము రూపాలు 10,000 (రూపాయలు పదివేల) కు మించిన దయితే రూ. 10,000 (పదివేల రూపాయలు) మైనదీ చలానద్వారా కట్టి అట్టి చలాను పెండరులో జతపరచవలెను. మిగత రొక్కములకై షెడ్యూల్డు బ్యాంకుల పూచీ అంగీకరింపబడును.

5. కంట్రాక్టు—"టర్న్‌కీ",

(సం) పి. ఆదిరామయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీయరు, గోదావరి వ్యాలీ సర్కిల్ నం. 3 (రాజమండ్రి కాలనీ) జగిత్యాల.

తే. 23—9—69

సమితి సమస్యల పరిష్కారానికి గాంధీసిద్ధాంతాలు ఉపయుక్తం

సమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో మహాత్మునికి మిస్ బ్రూక్స్ జోహార్లు

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 3:

మహాత్మాగాంధీ అభిప్రాయాలు, సిద్ధాంతాలు, ఆయన రోజుల్లో ఆయన లక్ష్యాలను సాధించడానికి ఏ విధంగా ఉపయోగపడ్డాయో ఈ రోజున, ఐక్యరాజ్యసమితి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూడా ఆ విధంగానే ఉపయోగపడగలవని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ అధ్యక్షురాలు మిస్ అంగీ బ్రూక్స్ నిన్న మహాత్మునికి జోహార్లు అర్పిస్తూ పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ శత జయంతి నిన్న ఐక్యరాజ్యసమితిలో పరిగణించబడింది. సర్వ ప్రతినిధి సభ అధ్యక్షురాలు, సమితికి చెందిన వివిధ సంఘాల అధ్యక్షుల ఆహ్వాన సిద్ధాంతవాదికి నివాళులు అర్పించారు.

సర్వ ప్రతినిధి సభ సమావేశం నిన్ననే ప్రారంభమైనది.

మిస్ బ్రూక్స్ మాట్లాడుతూ ఇలా అన్నారు: ప్రపంచ మతంలా ఈనాడు జరుపబడుతున్న మహాత్మాగాంధీ శత జయంతి ఉత్సవాన్ని గురించి నేను సంగ్రహంగా ప్రస్తావించదలచుకొన్నాను. మహాత్ముని ఆలోచనలు, అభిప్రాయాలు, సిద్ధాంతాలు ఏ ఒక వ్యక్తికీ, ఏ ఒక్క దేశానికి మాత్రమే చెందినవికావు. మొత్తం మానవాళికంతటికీ అవి చెందినవి. ఆ మహాత్మునికి స్మృతి నీరాజనాలర్పించడం సమితిలోని మన మందరికీ సముచితం కాగలదు.

ఐక్యరాజ్యసమితి నియమావళి మానవుల ప్రాథమిక హక్కులు, హుందాతనం మరియు విలువలపై ఆధారపడి వున్నది. పరస్పర సహనం, సర్వజాతుల దోస్తీ, అగాధములతో జేశాల మధ్య మైత్రి సంబంధాలు నెలకొనాలని ఈ నియమావళి నేర్పుతూ వున్నది. అందరికీ స్వాతంత్ర్యం, సమాన హక్కులకోసం జరిపిన పోరాటంలో మహాత్ముడు ఈ సందేశాన్ని బోధించారు. అవులు జరిపి చూపించారు. మానవుల మనస్సులలో నుంచి దరిద్రస్వయుత భావాలను నిర్మూలించడం ద్వారానే వివిధ దేశాల మధ్య శాంతిని, భద్రతను సాధించగలమని మహాత్ముడు నేర్పిన పాఠం సమితి విధుమా వలలో ప్రతిఫలిస్తున్నది.

మహాత్ముని ఆలోచనలు, ఆశయాలు ఆయన కాలంలో లక్ష్యాల సాధనకు ఎంతగా ఉపయోగపడ్డాయో ఈనాడు సమితి ముందున్న సమస్యల విషయంలో కూడా అంతగానే ఉపయోగపడుతాయి. మహాత్ముని స్మృతి మనకు నిరంతరం ఉత్తేజదాయకం కాగలదు. రుమేనియా విదేశాంగ మంత్రి మానెస్కూ, ప్రభృతులు కూడా గాంధీజీకి జోహార్లర్పిస్తూ ప్రసంగించారు.

తెల. గాణా సమస్య మండలిలో చర్చ

(1 వ పేజీ తరువాయి)

లోజ జరిగిన చర్చలో మాట్లాడుతూ రాష్ట్ర శాసనమండలి ఉభయ సభలలోను ఈ విషయంపై చర్చలు జరిగినప్పటికీ అవి సమస్యల పరిష్కార మార్గాన్ని సూచించడంవల్ల ప్రజలకు ప్రజా ప్రతినిధుల పట్ల విశ్వాస భావం కలుగుతున్నదని ఇది ప్రశంసనీయమైన పరిణామమని అన్నారు. గత తొమ్మిది నెలలుగా తెలంగాణలో ఆందోళన జరుగుతున్నప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర వాయుత్వం పూర్తిగా విఫలమైనదని ప్రజలకు మార్గదర్శకత్వం వహించి వారిని మంచి త్రోవకు తీసుకు వచ్చే స్థితిలో నాయకులు లేకుండా పోయిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఏవో కొన్ని రక్షణలు ఒప్పందాల ద్వారా అమలుపరుస్తున్న విశ్వాసం తమకు లేదని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఒక్కటే సమస్యను పరిష్కార మార్గమని శ్రీ లింగయ్య చెప్పారు.

తెలంగాణా ప్రాంతపు సంఘానికి పాలు అధికారాలు ఇవ్వాలన్న ప్రతిపాదనను ప్రస్తావిస్తూ గత 13 సంవత్సరాలుగా ప్రాంతీయ సంఘం తెలంగాణా వాసుల రక్షణలో పూర్తిగా విఫలమైనదని ఇకముందు కూడా అదేస్థితి నిర్వహిస్తుందని అన్నారు.

తెలంగాణా ప్రజలకు ప్రధాన నిర్వాహకులైన పటేళ్లనే అమలు జరుపు లేకుండా పోయినప్పుడు వచ్చిన ప్రధాన ఇందిరా గాంధి అధ్యక్షురాలుగా ప్రజలకు ఎన్నో విశ్వాసం ఉంటుందని అయన ప్రశ్నించారు.

శ్రీ పి.వి. నరసింహారావు (పి.డి.) తెలంగాణా ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులంతా ఇప్పుడైనా తమ బాధ్యతను గుర్తించి విద్యా సంస్థలకు హాజరు కావడం తమకు సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు. విద్యార్థుల ఇటువంటి రాజీకి ఉద్యమాలనే తమ ప్రధాన దృష్టితోనూ పెట్టుకుని చదువులు సాగించుకోవడమని వారు గుర్తెరుతు ఇదే తత్వంతో జీవితంలో బరువు బాధ్యతలను వహించగల స్థితిగత నిర్మాణాలు అన్నారు.

తెలంగాణా సమస్యను పరిష్కరించడంలో కంటూరు ఒక్క అయినా ప్రభుత్వం పనిచేయలేకపోయిందని అయన అన్నారు.

తెలంగాణా ఉద్యమానికి ప్రజల మద్దతు వున్నదని, వారిలో కొంతమంది వ్యక్తుల ఇష్టాయిష్టాల ప్రకారం ఇకముందు పనులు జరుగనివ్వబోనని ముఖ్యమంత్రి శాసనసభలో లభ్య విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ వ్యక్తులు కాంగ్రెసుపార్టీలోని కొందరు నాయకులేనని ముఖ్యమంత్రి భావిస్తే తమకేమీ అభ్యంతరం లేదని, అది వారిలో వారు తంటాలుపడి పరిష్కరించుకోవచ్చునని, అలాగే ప్రజలను దృష్టిలో పెట్టుకుని కనుక ముఖ్యమంత్రి ఆ మాట అని ఉన్నట్లయితే వారు పొందుదురున్నారని తాము భావిస్తున్నామని శ్రీ రాఘవాచారి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజనను తాము పూర్తిగా వ్యతిరేకించలేదని అయితే ఈ విషయంలో తెలంగాణా ప్రజల ఇష్టాయిష్టాలే అమలవాలని వచ్చినప్పుడు భవిష్యత్తులో వారికి ఉద్యోగాలలో ఏ విధంగా రక్షణలు కల్పిస్తారో, తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి పరుస్తారో చెప్పి ఒప్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై కలదని అయన అన్నారు.

ఉద్యమ సందర్భంలో ఆంధ్రులపై జరిగిన అత్యాచారాలను ఏ ఒక్కరుకూడా మన్నించడం లేదని ఇకముందు అట్లాంటి సంఘటనలు జరుగబోవని తాము ఆశిస్తున్నామని శ్రీ రాఘవాచారి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిపై తెలంగాణా ప్రజలలో అధిక సంఖ్యాకులకు నమ్మకం వుందని రాష్ట్ర సమైక్యత కాపాడడానికైనా తమ పదవినుంచి అయన వైదొలగాలని శ్రీ రాఘవాచారి సూచించారు. ముఖ్యమంత్రి రాజీనామా తెలంగాణాలో ఒక విప్లవమైన పరిణామానికి దారితీసి రాష్ట్రపు సమైక్యతను కాపాడుతుందని అయన అన్నారు.

అయితే కాంగ్రెసు శాసనసభ్యులలో తమకు మెజారిటీ కలదు కనుక తామంతా రాజీనామా యివ్వాలని ముఖ్యమంత్రి ప్రభృతులు అన్నారని, ఆ మెజారిటీని ముఖ్యమంత్రి ఏ విధంగా సంపాదించుకుని నిలబెట్టుకుంటున్నారో వారే స్వయంగా యోచించాలని శ్రీ రాఘవాచారి విజ్ఞప్తి చేశారు. తమ ఆశ్రితులకు ఆర్థిక పరిపాలనా సంబంధమైన లాభాలు పంచిపెట్టడం ద్వారా ముఖ్యమంత్రి పార్టీలో మెజారిటీని నిలబెట్టుకుంటున్నారని సత్యమే ఆలోచించారు. పంచాయితీ ఎన్నికలలో సరిపాలక సంఘాల ఎన్నికలలో కూడా అభ్యర్థులను తాము స్వయంగా నిర్ణయించడం ద్వారా పోటీలు పెట్టకుండా చేయగలమని వారు నుక్కొంటు ఇదే తత్వంతో జీవితంలో బరువు బాధ్యతలను వహించగల స్థితిగత నిర్మాణాలు అన్నారు.

బాధ్యతా నిరాహారదీక్ష

(1 వ పేజీ తరువాయి)

యుతమైన ఆయన మాటలు భారతప్రజల ఉద్దేశపరచయని, శ్రీనివాసులు. ఈయన గౌరవార్థం మనం సన్మానాలు, స్వాగతాలు నిర్వాటుచేయుటకు. దని సమావేశమైన ఆయన మాటలను పాటించడంకన్న, మనం ఆయనపట్ల చూపే గౌవ్వగౌరవం మంచిదే కదు. ఇది నిజంగా చిత్తశుద్ధి. దైవాంశగల ఈ వ్యక్తి యుద్ధాలలోనుగాని హత్యలను కూడా ఏవిధంగా తలపెట్టకుండా మంచిగురిగా చూస్తే రెండుగుడ్లు తిన్నా వారికి మనసుకు ఉండాలంటే, ఈ ఉత్సవ లక్ష్యాలను నెరవేరిచడం. ఈ దేశం సంక్షేమానికి, ఈ దేశం ప్రజల బహుముఖ సిద్ధాంతాలను నిలబెట్టుటకు ఆచరణలో ఇట్టాంటి చూపవలసినదని మన్నుటు నుంచో అన్నిసన్నాం. సర్వాధికారులే మన దేశానికి, ప్రపంచానికి కూడా శరణ్యం. వీరిని ప్రజలు అనుసరించాలి. బాధ్యతాన్ భారత పౌరుడను మన జీవితంలో నూతన అధ్యాయానికి దారితీస్తుంది ప్రజలు అయనకు పాటు నవ్వాలి. అలాగే మతదురభిమానాన్ని, కుల ఉద్యోగాన్ని నిర్మూలించగలమని కూడా ప్రజలు బాధ్యతం చేయాలి.

ప్రధానమంత్రి ప్రారంభంలో ప్రముఖ గమ్యాన్ని బాధ్యతాన్ వైద్యుల పలుపు కూడా నిరాకరించి మూడు రోజుల నిరాహారదీక్ష ప్రారంభించారని, మేము ఎంత ప్రయత్నించారు. దానంగా ఇస్తున్నట్లు కూడా ఆ సభలో ప్రకటించారు.

"బ్రహ్మాండమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గాంధీజీ అహింసాయుతమైన పోరాటంతో ఎదుర్కొన్నారు. నేను అహింసలో నమ్మకం గలవాడిని అందుకే గాంధేయ పద్ధతిలో నడుస్తున్నాను. లక్ష్యసాధనకు ఇంతకన్నా సమర్థమైన, కొత్త పంథా చూపితే అనుసరించడానికి సిద్ధమే. కాని గాంధేయమార్గం కన్నా ఉత్తమమైన మార్గాన్ని ఇంతవరకు ఎవ్వరూ చూపలేక పోయారు" అని ఆచార్య భావే అన్నారు.

గాంధి జర్నల్ ఎగిజిబ్‌లు గాంధి సాహిత్య ప్రచారంవల్ల ఎక్కువ ప్రయోజనం ఉందని అనేగాక నేడుదేశమైన మన దేశం శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున ఖర్చు భరించలేదని ఆయన విమర్శించారు.

యువతరం గాంధేయ మార్గాలలో సంచరించి దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి కృషి చేస్తే, గాంధీజీకి అంతకన్నా గొప్ప నివాళి కాగలదని అన్నారు.

ఇంతవరకూ దేశంలో 1320 గ్రామాలు గ్రామదానంగా ఇవ్వబడ్డాయి ఈ సమావేశంలో వెల్లడించారు.

నాగపూర్‌లో రెండవ రోజులో న్యూజిలాండ్ జట్టుచే 5 వికెట్లకు 252 పరుగులు

నాగపూర్, అక్టోబరు 3: భారత్, న్యూజిలాండ్ మధ్య రెండవ క్రికెట్ టెస్టు మ్యాచ్ ఇక్కడ ప్రారంభమైంది.

న్యూజిలాండ్ జట్టు బాయిలింగ్ టాస్‌గెలుచుకొని బ్యాటింగ్ ప్రారంభించారు.

న్యూజిలాండ్ జట్టు ఓపెనర్లలో జాన్ బ్యాట్ చేస్తోంది. వేగ బౌలింగ్ బుమరాన్ మొదట మొదటి ఓవర్లోనే 2 వికెట్లు పడ్డానికి 185 పరుగులు సాధించింది.

అయితేనేమి వేళకు 5 వికెట్లు పడ్డానికి 252 పరుగులు చేశారు.

హింసాయుత చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు

గాంధేయ మార్గమే ఉత్తమోత్తమమని ఆచార్య వినోబా భావే హెచ్చరిక

రాంచి, అక్టోబర్ 3: దౌర్జన్య పద్ధతుల ద్వారా, హింసద్వారా ఆర్థిక, సాంఘిక, రాజకీయమైన మార్పులు సాధించలేమని, హింసాత్మకతలు మన సమస్యలకు పరిష్కార సాధనాలు కావని ఆచార్య వినోబాభావే హెచ్చరించారు.

సత్యాహింసలతో సంపూర్ణమైన సమ్మేళనం చెందించుకొని వ్యవహరించకపోతే, స్వేచ్ఛా సౌభాగ్యాలతో తులతూగే నవభారత నిర్మాణం అనే లక్ష్యాన్ని సాధించలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు.

ఇటీవల గుజరాత్‌లో జరిగిన మత కలహాలు, హింసాత్మకాల పట్ల ఆయన విచారాన్ని వ్యక్తంచేస్తూ, ఇటువంటి సంఘటనలు పల్లె, పట్ట జీవితంలో అన్ని రంగాలలో సంక్షోభం నిర్మాణమవుతున్నట్లు రుజువు అవుతోందని ఆచార్య భావే అన్నారు.

గాంధి శత జయంతి సందర్భంగా ప్రాంతం దానంగా విస్తవాలను సమీకరణలు ఆయనకు దానంగా ఇచ్చినప్పుడు జరిగిన ప్రార్థన సమావేశంలో భావే ప్రసంగించారు. మొత్తం రాంచీ జిల్లాను దానంగా ఇస్తున్నట్లు కూడా ఆ సభలో ప్రకటించారు.

"బ్రహ్మాండమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గాంధిజీ అహింసాయుతమైన పోరాటంతో ఎదుర్కొన్నారు. నేను అహింసలో నమ్మకం గలవాడిని అందుకే గాంధేయ పద్ధతిలో నడుస్తున్నాను. లక్ష్యసాధనకు ఇంతకన్నా సమర్థమైన, కొత్త పంథా చూపితే అనుసరించడానికి సిద్ధమే. కాని గాంధేయమార్గం కన్నా ఉత్తమమైన మార్గాన్ని ఇంతవరకు ఎవ్వరూ చూపలేక పోయారు" అని ఆచార్య భావే అన్నారు.

గాంధి జర్నల్ ఎగిజిబ్‌లు గాంధి సాహిత్య ప్రచారంవల్ల ఎక్కువ ప్రయోజనం ఉందని అనేగాక నేడుదేశమైన మన దేశం శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున ఖర్చు భరించలేదని ఆయన విమర్శించారు.

యువతరం గాంధేయ మార్గాలలో సంచరించి దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి కృషి చేస్తే, గాంధిజీకి అంతకన్నా గొప్ప నివాళి కాగలదని అన్నారు.

ఇంతవరకూ దేశంలో 1320 గ్రామాలు గ్రామదానంగా ఇవ్వబడ్డాయి ఈ సమావేశంలో వెల్లడించారు.

గాంధీ నిలుగుగన్న సంక్షేమ రాజ్యం

(4 వ పేజీ తరువాయి)

మాత్రమే కాదులేదు

సంక్షేమ రాజ్యాన్ని కూడా స్థాపించాలని వాంఛించారు. దానిలో అన్ని వర్గాల మంచి ఇంకా బాలబాలలలో పున్నాయి. మనం లేస్తూనే కొనసాగించాలిందే. దేశంలోని అందరూ అదే చోటనుని పద్ధతులను నిర్మించాలి. లక్షాధ్యాలు పరిష్కారాలు సంబంధాలు నేటిని స్వప్రయోజనాలను నిలుగొనే పద్ధతి పోవాలి. ఈ కృషిలో అత్యధిక శోధనలు సాగుతున్నవి. ప్రజాస్వామ్యపద్ధతిలో పెట్టుకుని ప్రత్యక్షీ అలోచించాలి.

సంపత్తి పంపిణీలోని కొత్తతరం అమ్మకాలిచింది. ఈ తరం యువకులు ప్రజల పరిస్థితులనుంచి సలహాలు పొందుతారు. నేను ప్రయోగంలోనూ విద్యార్థులలోనూ ప్రజలిచింది. మాకు పిలుపులను సంబంధించి మన మనుషుల మూర్ఖత్వాన్ని నిర్మాణం అనిపించే విధంగా విద్యార్థులకు విద్యార్థులకు పాఠాలు ప్రధాన కారణం కనిపిస్తున్నది. ఇది విద్యార్థుల తప్పుకాదు. ప్రభుత్వం తప్పు కాదు. విద్యాసంస్థల విద్యార్థుల అభివృద్ధి పాఠాలు కూడా వున్నవి. అటువంటి విద్యార్థులు రీతిలోనే బాధ్యతలు అందుకోవాలి స్వీకరించాలి.

మూడు పుస్తకాలంటే జాతీయ దైవ వ్యవస్థ పునర్నిర్మాణం ఈనాడు ఎంతో అవసరం. అక్షరాలు చిత్రపటం జీవన ప్రమాణాలు మెరుగుపడేటందుకు ప్రతి కార్యం యుక్తి శక్తి కృషిచేయాలి.

తొలుత ఆంధ్రయూనివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ వి. పి. కోటేశ్వర్ సభ్యులకు స్వాగతం చెప్పారు. ఆచార్య నిర్వహణ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. హెచ్ రావ్ సందర్భ సమర్పణ చేశారు.

సపాట్ లోషన్
తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.
SAPAT & CO., BOMBAY 2.
పిలిచిన: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం రోడు, విజయవాడ-2.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.
టెండరు నోటీసు

ఈ క్రింది ప్రదేశములనుంచి బొగ్గును లారీల ద్వారా రవాణా చేయుటకు జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ, ఖమ్మం జిల్లా వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కల్యాణ్ ఖని నెం. 2 ఇన్‌క్లయిన్ టు సి. ఎస్. స్లాంట్, కల్యాణ్ ఖని నెం. 1 ఇన్‌క్లైన్ సిద్ధ } మండుమ్రి డివిజను

టెండరు ఫారములు వగైరా కాపీలను జనరల్ మేనేజరువారినుంచి క్రింద తెలియపర్చిన అడ్రసులో రు. 15—00 లు చెల్లించి పొందవచ్చును. ఈ డబ్బు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

టెండర్లు జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారికి 15—10—1969 లేదీ, ఆ లోగా అందుబాటు పంపవలెను.

జనరల్ మేనేజర్,
సి గరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
పి.ఓ. కొత్తగూడెం కాలరీస్ (ఆంధ్రప్రదేశ్)

బాల సాహిత్యము పై
XV వ బహుమతి పోటీ

బాలసాహిత్యముపై వదిహేనవ బహుమతి పోటీగాను, రచయితలు/ప్రచురణ కర్తల నుంచి ఆసక్తి దాయకమైన పుస్తకములు/ప్రతులు చిన్నపిల్లల కుపయుక్తమైనవి కోరబడుచున్నవి.

బహుమతులు: ఒక్కొక్కటి రు. 1000/—వంతున పదిహేను బహుమతులు, హిందీకి రెండున్ను, ఆస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరి, మళయాళం, మరాఠి, ఒరియా, పంజాబి, సింధి, తమిళం, తెలుగు, ఉర్దూ భాషలకు ఒక్కొక్కటి చొప్పునను యివ్వబడును.

ఎంటీపు పుస్తకములు: 1967, 1968 కాలెండరు సంవత్సరములలోనూ మరియు 1969లో మాత్రమే ప్రచురింపబడిన పుస్తకములు/ప్రతులకు మాత్రమే స్వీకరించెదరు. పిల్లవుపుస్తకములకు ఈ పోటీ అర్హతవుండదు. ఇతరపుస్తకముల నుంచి అనువాదములు, ఎర్రి ప్రాయములు, లేక సంగ్రహ రచనలు నిషేధించి, మౌలిక రచన యొక్క కాపీరైటు పొందియున్న వారినుంచి స్వకపోలమైన అనుమతి తీసుకొనియుండిన వాటిని స్వీకరించెదరు. లోగడ బాలసాహిత్య పోటీలకు దాఖలు చేసిన పుస్తకములు పంపరు పోటీ నందరాదు. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము, లేక ప్రభుత్వ శాఖలు సంబంధించిన బహుమతి పొందిన ఏ సంస్థగాను నిర్వహించిన పోటీలు మరియు అంతర్జాతీయ పోటీలో బహుమతి పొందియున్న పుస్తకములు ఈ పోటీకి పంపుటకు అర్హత పొందవు.

హిందీ, సింధి, ఉర్దూలలో ఎంట్రీలను ఈ మంత్రిత్వశాఖకును, ఇతర ప్రాంతీయ భాషలలో ఎంట్రీలను ఆయా రాష్ట్రములకును పరిశీలనార్థము పంపవలెను.

ఎంటీ ఫీజు: ఒక్కొక్క పుస్తకము/ప్రతి ప్రతికి రవయితలు రు 3/— ప్రచురణకర్తలు రు 5/— వంతున చెల్లించవలెను.

గడువు తేది:— 2—12—1969

పోటీ గురించిన్ని, ఎంట్రీలు రాష్ట్రములకు పంపుట గురించిన్ని యితర వివరములను అసిస్టెంటు ఎడ్యుకేషనల్ ఎడ్యుకేటర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, సెక్షన్ బి ఎస్ పి 3, రూమ్ నెం. 531, 'సి' వింగ్ శాస్త్రి భవన్, న్యూఢిల్లీ వారి నుంచి పొందవచ్చును.

davp 69/278

ప్రకటన

"పూర్ణా" బిస్కెట్ ఫ్యాక్టరీ వారు కొన్ని కారణముల వలన, గత కొన్ని మాసములుగా బిస్కెట్లు తయారు చేయుట నిలిపి యున్నారు.

ఇపుడు ముఖ్యమైన మార్పులతో, నూతన పనివారలతో అన్ని రకముల బిస్కెట్లు తయారుచేయుచున్నామని తమ ఖాతాదారులకు తెలియజేయుటకు మిక్కిలి సంతోషించుచున్నారు.

పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ,
నెల్లూరు.

క్రిష్ణా జిల్లాకు యేజెంటు:—
ఏ. వి. సుబ్బారావు, విజయవాడ.

N. B. :— మిగత జిల్లాలకు యేజెన్సీ వివరములకు పై అడ్రసుకు వ్రాయండి.

OIL EXPELLERS

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. భాద్రపద బ. నవమి : 1969 సం. అక్టోబర్ 4 శనివారం
శని : నవమి : భార్త్రృపూర్వసా రా. 2.43 వర్జ్యం : ప. 12.53 మొదలు 2.41 వరకు.

1969 సం. అక్టోబరు 5 ఆదివారం
ఆది : నవమి : ప.8.17, పుష్యమి :35.17 వర్జ్యం : 11.21, మొదలు 1.09 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యుపియము తన మనంబునకగు ది
నొడులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పదముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సౌమ్యనామ సం. భాద్రపద బ. నవమి
శనివారం

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

—:o:—

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 22 సంవత్సరాల అనంతరం మహాత్మా గాంధీ శత జయంతి జరుగుతూ ఉన్న సందర్భంలో వరి హాద్దు గాంధీ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భారత దేశంలో తిరిగి అడుగు పెట్టారు. ఆయన ఈ మాచిన భారత దేశాన్ని గురించి చాలా ఖేద పడ్డారని ఆయన బొంబాయిలో దిగీదిగగానే అన్న మాటలవల్ల విదితంఅవుతున్నది. భారత దేశం మహాత్మాగాంధీని మరిచిపోయిందన్న అభిప్రాయం ఆయనకూ కలిగింది. ఆ మాట ఆయన అని వేశారు. శాంతి వాది, అహింసా తపస్వి, సత్య వాక్కు అయిన మహాత్మాగాంధీ ముప్పది సంవత్సరాల పాటు నాయకత్వం వహించి, శాంతి పద్ధతులను స్వాతంత్ర్యాన్ని సంపాదించి ఇచ్చిన ఈ దేశంలో దౌర్జన్య శక్తులు ప్రబలం అవుతూ ఉండటం ఎవరికైనా దుఃఖాన్ని ఖేదాన్ని కలిగిస్తుంది. మరి మహాత్మాగాంధీ అడుగు జాడల్లో మనోవాక్కాయ కర్మణా నడిచిన వారికి కలిగే ఆ దుఃఖం, ఆఖేదం ఎంత అవరిమితంగా ఉంటుందో వారే చెప్పవలసిన పని లేదు.

ఇప్పుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈ హింసను, దౌర్జన్యాన్ని చూచి, అందుకు అధిక్షేపణగా మూడురోజుల నిరసనవ్రతం పడుతున్నారు. భారత దేశంలో కనిపిస్తున్న మొత్తం దౌర్జన్య లక్షణానికి, ద్వేషానికి నిరసనగా ఈ దీక్ష నిర్ణయానికి తాము వచ్చామని చెప్పారు.

ఈ విషయాన్ని దేశంలో అంతా స్పష్టంగా గ్రహించ వలసి ఉంది. దేశంలో మతోద్రేక సంబంధం గానే గాక, ఇంకా అనేక పద్ధతులలో ఈ దౌర్జన్యం కొనసాగింపబడుతున్నది. చిల్లర కొట్కాలను కూడా రెండు దౌర్జన్య చర్యలతో తీర్చుకోవచ్చునన్న మనస్తత్వం ఒకటి ప్రబలం అయితోంది. కొన్ని కొన్ని రాజకీయ వర్గాలు హింసావాద్ధతులను బహిరంగంగానే ప్రచారం చేయడం జరుగుతున్నది. ఈ పరిస్థితి దేశంలో ఎందుకు ఏర్పడింది అని అధికారంలో ఉన్నవారు, అధికారంలో లేనివారు గూడా అలోచించుకోవలసి ఉంది.

మతోద్రేకంతో జరుపబడే అల్లర్లు ఎంత ఘోరమైనవో, తదితర కారణాలవల్ల జరుపబడే దౌర్జన్య చర్యలు గూడా అంతే ఘోరమైనవి. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తమ మూడు రోజుల ఉపవాస దీక్షకు ఉపక్రమించే ముందుభంగ్యంతరంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. దౌర్జన్యం అన్నప్పుడు, అది ఏ రూపంలో జరిగినా, దాన్ని నివారింపడానికి, తిరిగి తలఎత్తకుండా ఉండటానికి బహుముఖీనమైన కృషి జరగవలసి ఉంది. అది అందరిబాధ్యతాను. ఇప్పుడు మనం మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవ సందర్భంలో ఈ బాధ్యతను ఎంతవరకు నిర్వహించిందీ ప్రశ్నించుకొని ఆత్మ పరిశీలనం చేసుకోవలసి ఉంది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వయోవృద్ధులు. భారత స్వాతంత్ర్యంకోసం ఎన్ని కష్టాలు పడ్డారో, ఆ అనంతరం కూడా అన్ని కష్టాలు పడ్డారు. ఆ కష్టాలన్నింటికంటే, గాంధీజీ యాక్కి భారత దేశంలో హింసా ద్వేషాలు పెరిగిపోవడం ఆయనకు ఎక్కువ కష్టాన్ని, దుఃఖాన్ని కలిగించడం ఇప్పుడు ఆయన ప్రారంభించిన ఈ ఉపవాస దీక్షకు నిర్ణయం ఇక్కడకు రాకముందే తాము చేసుకొని ఉన్నామని ఆయన అన్నారు. గాంధీ మార్గాన్ని ఈ దేశం విసర్జించిందన్న వ్యథతో ఈ దీక్ష ప్రారంభం అవుతున్నది. నిజం చెప్పాలంటే, ఈ వయస్సులో ఈ దీక్ష ఆయనకు కఠినమైనదేఅవుతుంది. అయినా ఈ హింసపట్ల, ద్వేషం పట్ల తమ అభిక్షేపణను వ్యక్తం చేయడానికి ఆయన ఈ దీక్ష పూనుతున్నారు. ప్రజల దృష్టిని హింసకు వ్యతిరేకంగా కేంద్రీకరించడం కోసం తాము ఈ దీక్ష పడుతున్నట్లు ఆయనే చెప్పారు.

ఇప్పుడు హింసను నిరసించి, వర్జించి, సభ్యతతో ప్రజాస్వామ్య ధర్మ పద్ధతితో వ్యవహరించగల దక్షతను భారత దేశంలో అందరూ పెంపొందించుకోనగలిగితే, అందుకు అవసరమైన ఆత్మక్షాళనం చేసుకోగలిగితే, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈ దీక్ష చరితార్థం అవుతుంది. హింసవలన హింసే పుడుతుంది. ద్వేషంవలన ద్వేషమే పుడుతుంది. అందువల్ల మంచి జరగదు. అందుకే ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అధోరణినివి సర్జించవలసిందని భారత ప్రజలను కోరుతున్నారు. మహాత్మాగాంధీ కోరింది కూడా ఇదే. ఇప్పుడు మనం మహాత్ముని వారసులం అని, మనది మహాత్ముని దేశంఅని రుజువుచేసుకోవాలంటే, బాద్షా ఖాన్ చెప్పిన విధంగా మహాత్మాగాంధీ మార్గాన్ని అవలంభించవలసి ఉంటుంది.

—:o:—

ఎరువుల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి

నాల్గవ ప్రణాళిక అంతానికి సాధ్యం : కేంద్రమంత్రి ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 3 : నాల్గవ ప్రణాళిక అంతానికి కాని, అయిదవ ప్రణాళిక ఆరంభంలోగాని ఎరువుల ఉత్పత్తిలో భారత్ స్వయం సమృద్ధి సాధించబడుతుందని భావిస్తున్నట్టు కేంద్ర రసాయనిక, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి.ఎల్. చవన్ నిన్నఇక్కడ అన్నారు.

శ్రీ డి.ఆర్. చవన్ పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ భారత్ ప్రస్తుతం 5.43 లక్షల టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తి చేస్తున్నదని, వర్మాగారాల ఉత్పత్తి శక్తి 11.4 లక్షల టన్నుల దాకా పెరుగుతుందని అన్నారు.

దేశంలో శాంతి సామరస్యాలసాధనకు, దళితవర్గాల సముద్ధరణకు భారత ప్రజల దీక్షాకంకణం

ఆసేతుహిమాచలం వైభవంగా బాపూజీ శతజయంతి :

అహింసాయుత స్వాతంత్ర్య సమర సారథికి జోహార్లు

సత్యాహింసలకు సజీవరూపంగా హింసారహిత స్వాతంత్ర్య సమర సారథిగా విశ్వశాంతిదూతగా భాసిల్లిన జాతిపిత మహాత్మాగాంధి శతజయంత్యుత్సవాలు నిన్న భారత దేశమంతటా వైభవోపేతంగా జరిగాయి.

న్యూఢిల్లీ, అక్టోబరు 3

మనిషి మనిషి జీవితాన్ని, బోధనలను, కృషిని వివరించే ప్రదర్శనలు పెక్కు చోట్ల జరిగాయి. ఢిల్లీలో ఏర్పాటైన 'గాంధిదర్శన్' ప్రదర్శనను అయిదు లక్షల మంది తిలకించారు.

మతాతీతుడైన ఆ మానవోత్తముడి మృత్యుర్థం దేశంలోని అన్ని మతాలవారు ప్రార్థనలు జరిపారు. ప్రభాత భేరీలు జరిగాయి.

మహాత్ముని మృత్యుర్థం జరిగే ఉత్సవ తపాలా బిళ్లలు, నాణాలు, నోట్లను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న విడుదల చేశారు.

మరణ శిక్ష విధించబడిన కైదీలకు ప్రాణభిక్ష లభించింది. మిగతా కైదీల శిక్ష తగ్గించబడింది.

పెక్కు చోట్ల సామూహిక సూత్రయజ్ఞాలు జరిగాయి.

తమిళనాడులో

గాంధీజీ శతజయంతి సందర్భంగా తమిళనాడు నిన్న జాతిపిత స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన నిర్దేశించిన మార్గాన్ని అనుసరించడానికి ప్రతిజ్ఞ పూనింది.

రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ సభలు, వూరేగింపులు, ఉత్సవాలు జరిగాయి. జాతిపిత తన జీవిత కాలంలో ఒక బ్రహ్మచారిగా ఎలా రూపొందివాడో కొత్త తరానికి అర్థం కావడానికి ఈ ఉత్సవాలు, సభలు తోడ్పడ్డాయి.

మద్యనిషేధం రద్దు కాదు: కరుణానిధి ప్రకటన

మద్రాసు విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ, మద్యనిషేధం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకోవడం లేదని ప్రకటించారు. గాంధిజీ ప్రియతమ లక్ష్యమైన మద్యనిషేధాన్ని శక్తివంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలియజేస్తూ, కల్లుబట్టీలకు యివ్వబడిన పర్మిట్లను యిక ముందు తిరగ రాయడంజరగదని ఆయన ప్రకటించారు.

అంతకు ముందు మెరీనాలో గాంధి విగ్రహం సమీపాన జరిగినసభలో శ్రీ కరుణానిధి జాతీయపతాకాన్నిఆవిష్కరించి, అక్కడ జేరిన ఆశేష జనసమూహంచే గాంధి జయంతి శపథం చేయించారు.

స్వాతంత్ర్య యోధుడుగా, సాంఘిక సంస్కర్తగా, శాంతి అహింసల ప్రవక్తగా మహాత్ముని బహుముఖ జీవితాన్ని ప్రదర్శించే శకటాలతో కూడిన వూరేగింపునకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. దక్షిణాఫ్రికా జైలులో, వల్లియమ్మాల్ లనే తమిళ జాతి కత గాంధిజీ పున్న దృశ్యాన్ని ప్రదర్శిస్తూ ఒక శకటం రూపొందించబడింది.

బాలల థియేటర్‌లో జరిగిన సభలో తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ గాంధిశత జయంతి తపాలాబిళ్లలను అమ్మకానికి విడుదల చేశారు. తపాలా బిళ్లలను మొదటకొన శ్రీ కరుణానిధి మాట్లాడుతూ, 1966లో ఏర్పాటు చేయబడిన రాష్ట్ర గాంధి శత జయంతి సంఘం పెక్కు పథకాలు అమలు పర్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాది 1.75 కోట్ల రూపాయిలఖర్చుతో స్కూళ్లు, ఆసుపత్రులు మొదలైన పథకాలు అమలు పర్చబడతాయని కూడా ఆయన చెప్పారు.

నిన్న సాయంత్రం జరిగిన అఖిల ఎక్షన్ సభలో స్వతంత్ర పార్టీ నాయకుడు, గాంధిజీ జీవితకాలంలో ఆయన గొప్ప శిష్యులలో ఒకరైన శ్రీ సి. రాజగోపాలాచారి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, తమిళనాడు కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ముస్లిం లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. కల్యాణ సుందరం, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి ప్రసంగించారు. హింసను పరిత్యజించి, మతసామరస్యకాంతి సామరస్యాలు కృషి చేయవలసిందని వీరు ప్రజలకు ఉద్బోధించారు.

నగరంలోని వివిధ దుర్వ్యసనాలయాల ప్రతినిధులు, దళిత మానవాళి విమోచన కర్తగా గాంధిజీకి నివాళులర్పించారు.

మద్రాసు నగరం నిన్న పతాకాలు, పోస్టర్లతో అలంకృతమై పెళ్లి పందిరిలా శోభిల్లింది.

మధురైలో జరిగిన విద్యార్థుల సభలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వెణ్ణ కొలిబుల్ ప్రసంగిస్తూ, గాంధిజీ పేరు బుద్ధుడు, క్రీస్తు, మహమ్మద్, తిరువళ్లువర్ల పేరు వలె అమరమైనదని పేర్కొన్నారు.

కోయంబతూర్‌లో మత్తర్ సంఘంకు చెందిన మహిళా వాలంటీర్లు మూడు గంటల సేపు విశ్రాంతిలేకుండా మాలు నడపడం ప్రారంభించారు.

మధురైలో గాంధి మ్యూజియంలోని బహిరంగస్థలంలో విద్యార్థుల సభతో శత జయంత్యుత్సవాలు ప్రారంభమైనాయి. 15 వేల మంది విద్యార్థులు ఈ సభలో పాల్గొన్నారు. అంతకు ముందు పశ్చిమ మాసీ వీధినుంచి "కతై అరంగం"కు వూరేగింపు జరిగింది 1921లో ప్రజల దారిద్ర్యాన్ని చూసి అంగవస్త్రం కట్టుకోవాలని గాంధిజీ ఈ వీధిలోనే నిర్ణయించుకున్నారు.

కరైకుడిలో హరిజన వాడలను శుభ్రపరిచే కార్యక్రమంలో నగరపాలక సంఘంఅధ్యక్షుడు, యితరులు పాల్గొన్నారు.

వెల్లూరులో రాష్ట్రదళిత జాతుల మంత్రి శ్రీ ఎస్. వి. నటరాజన్ రెండు లక్షల రూపాయిలఖర్చుతో నిర్మాణం కానున్న గాంధి స్మారక భవనానికి శంకుస్థాపన చేశారు.

మైసూర్‌లో

బెంగుళూరులోని కంటవీర స్టేడియంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ మాట్లాడుతూ, హింసను దుర్వ్యవస్థను పరిత్యజించడం ద్వారా దేశపు మంచిపేరును కాపాడి మహాత్ముని బోధనలు చిత్తశుద్ధితో అనుసరించవలసిందని ఉద్బోధించారు.

రాష్ట్ర మంతటా నిన్న మద్య, మాంసాల అమ్మకం నిల్చివేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన క్షమాదానం వల్ల ఆరు వందలకు పైగా కైదీలు విడుదలైనారు.

గాంధీజీకి కేరళ శాసనసభ జోహార్లు

మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించడానికి కేరళ శాసన సభ నిన్న ప్రత్యేకంగా సమావేశమైంది.

జాతి పిత నిస్వార్థ సేవలను ఉగ్గడిస్తూ, ఆయన నిర్భీకత్వం, ధైర్యం, మానవాళిపట్ల ప్రేమ సందేశం మానవాళిని ఉత్తేజపరుస్తూ వుండగలవని అశాభావాన్ని వ్యక్తం చేస్తూ, సభా నాయకులైన, వామపక్షవాదియైన ముఖ్యమంత్రి శ్రీమతి గౌరి అమ్మ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులందరూ లేచి నిలబడి ఆమోదించారు.

సభాపతి శ్రీ దామోదరన్ పోట్టి, వివిధ పార్టీల నాయకులు గాంధిజీ జోహార్లర్పిస్తూ ఆయన బోధనలు అనుసరించవలసినదిగా ప్రజలను ఉద్బోధించారు.

నిన్న సాయంత్రంతిరువనంతపురం సెక్రటేరియట్ స్టేడియంలో చేరిన పురుషులు, స్త్రీలు పిల్లలచే త్రివేంద్రం అర్బనిషన్ గాంధి శతజయంతి శపథంచేయించారు. త్రివేంద్రం జిల్లా గాంధి శత జయంతిసంఘానికి ఆయన అధ్యక్షులు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ ప్రసంగిస్తూ గాంధిజీ మనముందుంచిన మత సామరస్యంవంటి లక్ష్యాలను సాధించాలంటే పోరాడడం విచారకరమనిచెప్పారు. గాంధిజీ కలలుకన్నశక్తియుత సమైక్య భారతావని నిర్మాణానికి పునరంకితం కావాలని ఆయన ప్రజలను ఉద్బోధించారు.

వివిధ పక్షాల నాయకులు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కూడా ప్రసంగించారు ఈ సభకు ముందు గాంధిజీకి ప్రియమైన భజనను చేయడం జరిగింది.

రాష్ట్రంలోని పెక్కు పట్టణాలు గ్రామాలలో కూడా గాంధి శత జయంతి జరిగి శపథం చేయడం జరిగింది.

నిన్న ఉదయం త్రివేంద్రంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ గాంధి శత్ జయంతి స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు. ఛాయా చిత్రాలు, పుస్తకాల ప్రదర్శనను కూడా ఆయన ప్రారంభించారు.

ప్రభాతభేరీలు వీధులు వూడ్చడం సామూహిక సూత్ర యజ్ఞం ప్రార్థనా సభలు భజనలవంటి కార్యక్రమాలు కూడా జరిగాయి.

బొంబాయిలో ప్రభాత భేరీలు

గాంధిజీ స్వాతంత్ర్య పోరాటం నడిపే కాలంలో తరచుగా జరుగుతూ వస్తున్న "ప్రభాత భేరీలు" నిన్న బొంబాయిలోని వివిధ ప్రాంతాలలో జరిగాయి.

మంత్రులు, పౌర పాలనాధికారులు, ఇతర ప్రముఖుల నాయకత్వాన పురుషులు, స్త్రీలు వీటిలో పాల్గొని గాంధిజీకి ప్రియమైన భజనలను, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన గీతాలను గానం చేస్తూ ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి వెళ్లారు.

ఈ ప్రభాత భేరీలు నిర్ణీత స్థలాల్లో ఆగడం, అక్కడ జాతీయ పతాకాలను ఆవిష్కరించడం జరిగింది. దేశ స్వాతంత్ర్యానికి గాంధిజీ చేసిన కృషి, హరిజనులు, ఇతర దళితవర్గాల ఉద్ధరణకు ఆయన నిర్విరామంగా చేసిన కృషిని గురించి నాయకులు ప్రసంగించారు.

హిందూసమాజంనుంచి అస్పృశ్యత తొలగింపునకు గాంధిజీ చేసిన కృషిని గుర్తు చేయడానికి జరిగిన సామూహిక విందు "ప్రీతి భోజన్"లో అయిదువందలమంది పిల్లలు పాల్గొన్నారు. నగరంలోని ఒక శ్రామిక వాడలో ఈ విందు జరిగింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ పి. వి. చెరియన్, దేశీయాంగ మంత్రి శ్రీయుతులు చవాన్, మొదలైనవారు ఈ విందుకు హాజరైనారు.

వౌ సాటోలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభను ప్రారంభించిన హరిజన మహిళ "గాంధిజీ మాకు భగవంతుడు" అనగా ప్రేక్షకులు ఆమోదం తెలుపుతూ దిక్కులు పిక్కటిల్లేటట్లు నినాదాలు చేశారు.

అక్కడకు మూడు మైళ్ల దూరంలో, దక్షిణ బొంబాయిలోని అజాద్ మైదానంలో జరిగిన సభలో దేశీయాంగ మంత్రి శ్రీచవాన్ ప్రసంగిస్తూ, విశాల భారావనిలోని ప్రజలను ఉన్నతులిని చేసి, వారి నొక జాతిగా తీర్చిదిద్దినది గాంధిజీ యేనని అక్కడ చేరిన లక్ష మంది ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

అంతకు ముందు శివాజీపార్కులో జరిగిన సభలో వేలాది మంది స్కూలు పిల్లలు శత జయంతి ప్రతిజ్ఞపూనారు. శ్రీ చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రభృతులు గాంధిజీ చెప్పిన నిర్మాణాత్మక కార్యక్రమ దృష్టిని అందర్చుకుని, దేశ ఐక్యతకు పాటు పడవలసిందని ఉద్బోధించారు.

వేలాది మంది ప్రభుత్వోద్యోగులు ఇతర ఉద్యోగులు తమ తమ కార్యాలయాల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో

శ్రద్ధానందపార్కులో జరిగిన బహిరంగ సభలో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రసంగిస్తూ, గాంధిజీ ఆదర్శాలయిన సత్యం, అహింసలను గాంధిజీ తన జీవితంలో ఎలా ఆచరించి ప్రబోధించారో ఆ విధంగా ఆచరించడం ముఖ్యమని పేర్కొన్నారు.

మహాత్ముని జీవితంలోని ప్రముఖ ఘట్టాలను ప్రదరించే ప్రదర్శనను, రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేసింది. 50 లారీలలో ఉంచబడిన ఈ ప్రదర్శన వస్తువులను నగరం ఉత్తర భాగం నుంచి, దక్షిణ భాగం వరకు ప్రధాన వీధులగుండా తీసుకు పోవడం జరిగింది.

నగరంలో సామూహిక సూత్రయజ్ఞం కూడా జరిగింది. శ్రీ ఆయప్రకాశ్ నారాయణ నాయకత్వాన జరిగిన మైలు పొడవైన వూరేగింపులో వేలాది మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఆ తర్వాత శ్రద్ధానంద పార్కులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ధావన్, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చుందర్, మొదలైన వారు ప్రసంగించారు.

ఉత్తరప్రదేశ్‌లో

జాతి పిత సిద్ధాంతాల ఆచరణకు, దేశ స్వాతంత్ర్య, సమగ్రతల పరిరక్షణకు నిన్న ఉత్తరప్రదేశ్ అంతటా ప్రజలు ప్రతిజ్ఞ పూనారు.

పెక్కుమంది కైదీలు నిన్న విడుదల చేయబడ్డారు.

వివిధ మతాలకు చెందిన ప్రజలు, ప్రభాత భేరీలు, పతాకావిష్కరణలు, మొదలైన కార్యక్రమాలో పాల్గొన్నారు.

హరిజన వాడలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరిగాయి. గోష్టులు, బహిరంగ సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

అలహాబాదులో నగరపాలక అధికారి వ్యక్తిగతంగా, మ్యాజియం ఎదుట ఎస్. ఎస్. పి. ఆధ్వర్యాన ప్రదర్శన జరగడం వల్ల అక్కడ శత జయంతి ఉత్సవాలకు విఘాతం కలిగింది. అక్కడ నగరపాలక అధికారి "గాంధి నిధి గా" నిధి ప్రారంభోత్సవం జరపవలసి వున్నది.

ప్రదర్శకులు నేరికను ఆక్రమించుకున్నారు. కాంగ్రెసు మాజీ పార్లమెంటు సభ్యుడు అలహాబాదు హైకోర్టు న్యాయవాదుల సంఘంఉపాధ్యక్షుడు శ్రీ భట్టాచార్య అధ్యక్షతన సభ కొనసాగింది.

వారణాసిలో "బాపూ భవన్" అనే మూడు గదుల భవనానికి శంకుస్థాపన జరిగింది. విద్యార్థుల స్వచ్ఛంధశ్రమలో, రెండు నెలలకాలంలో ఈ భవనం నిర్మిత మవుతుంది.

షహరాన్‌పూర్‌లో జైలుశాఖ అధికారులు యిద్దరు మహిళలతో సహా 14 మంది కైదీలను విడుదల చేశారు. విడుదలైన కైదీలకు ఖాదీ పైజామాలు, కొక్కాలు, టోపీలు, వారి కుటుంబాలకు ఖాదీ దీరలు బహుమతిగా యివ్వబడ్డాయి.

హరిజన వాడలో సామూహిక విందు జరిగింది.

పశ్చిమ జర్మనీలో మిశ్రమ ప్రభుత్వం

బాన్, అక్టోబరు 3 : పశ్చిమ జర్మనీలో మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు సోషల్ డెమొక్రాట్ పార్టీలో సంభాషణలు ప్రారంభించాలని ఫ్రీడెమొక్రాటిక్ పార్టీ నాయకులు నిర్ణయించారు.

ఫ్రీ డెమొక్రాటిక్ కార్య నిర్వాహక మండలి సభ్యుడు నిన్న యిచ్చిన విలేకరులతో ప్రసంగిస్తూ యీ విషయం తెలిపారు.

సోషల్ డెమొక్రాట్స్‌తో కలిసి తమ పార్టీ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయటం తథ్యం అని కూడా ఆయన అన్నారు.

గాంధిజి కలలుగన్న సంక్షేమ రాజ్యం

అహింసామార్గం ద్వారానే సాధ్యమని

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 3 :

సమాజంలో ఏ మార్పునైనా శాంతియుత మార్గంలోనే తీసుకురావాలని, అప్పుడే అది విజయవంతమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

నిన్న ఇక్కడి ఆంధ్ర సారస్వత పరిషత్ భవనంలో గాంధి మహాత్ముని స్మారకార్థం ముద్రించబడిన తపాల బిళ్లల అమ్మకాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా చెప్పారు.

ఈ సభను ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ ఏర్పాటు చేశారు మహాత్ముని చిత్రంగల తపాలబిళ్లలు, పోస్టు కార్డులు, కవర్లు వున్నవి.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు :

"సమాజంలో మార్పులను హింసాత్మక పద్ధతుల ద్వారా కూడా తేవచ్చు. కాని అహింసా మార్గంలో తెచ్చే మార్పునకే హెచ్చు బలం వుంటుంది. విజయ సాధనకు హింసా మార్గమే వరి అయినదన్న అపోహలు కొందరికి వున్నవి. హింసాయుత పద్ధతులద్వారా విజయం సాధించినా అది తాత్కాలికమేనని నేను భావిస్తున్నాను.

"గాంధి శతజయంత్యుత్సవ సందర్భంలో మహాత్ముని ప్రవచనాలను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఆయన సేవలను స్మరించాలి. కనీసం మందకొడిగానైనా ఆయన చూపించిన బాటలో సమాజం ఈనాడు నడుస్తున్నదా ?

బాపూజీ మన దేశానికి స్వాతంత్ర్యం సాధించారని, ప్రజల్లోదాస్య శృంఖలాల నుంచి విముక్తి చేశారని మనందరకూ తెలుసు. ముఖ్యంగా లక్షలాది అణగారిన ప్రజానీకానికి అహింసా మార్గం ద్వారా స్వాతంత్ర్యం సాధించిపెట్టి చరిత్రను సృష్టించారు.

అనేక సందర్భాలలో నేను మహాత్మా గాంధిని చూడగలిగే అదృష్టం లభించింది జాతీయోద్యమాంకాలంలో గాంధిజీ 1920—21 లో విజయవాడ వచ్చినప్పుడు నేను పిల్లవాడిని. కుతూహలంకొద్దీ మహాత్ముని చూడడానికి వెళ్ళాను. తరువాత ఆంధ్రప్రదేశ్, మద్రాసులలో పర్యటించడానికి వచ్చినప్పుడు గాంధిజీని చూడడమేగాక ఆయన ప్రసంగాలను వినగలిగే అదృష్టం కూడా లభించింది.

ఈ నాడు ప్రపంచంలోని అన్ని దేశాల వారు గాంధి శత జయంత్యుత్సవాలు జరుపుకుని ఆ మహనీయునికి భక్త్యంజలి ఘటించారు.

దేశంలో ఈ నాడు జరుగుతున్న సంఘటనలను, మరోక ప్రక్క ఈ వేడుకలను పరిశీలించి చూస్తే, నూటయేళ్ళ క్రితం గాంధిజీ జన్మించి వుండకుండా మనం ఉన్నట్లయితే మనం ఈ నాడు ఆయనకు, ఆయన బోధనలను పూర్తిగా మరచిపోయుండేవారమేమోనన్న సందేహం ఉదయించక మానదు.

ఏ వర్తమాన దేశమైనా తన ప్రజా జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవలంటే ఆర్థిక, రాజకీయ మార్పులు తీసుకు రావడానికి అనేక సాంఘిక చిక్కులకు లోనుకాక తప్పదు. ఈ నాటికీ అదే పరిస్థితి నెలకొని వున్నది. అయితే మార్పులు పూర్వంలో తీసుకురావాలన్నదే ప్రశ్న. హింసాయుత పద్ధతులలో లేదా అహింసాపూర్వకంలోనే మార్పులు తప్పక విజయవంతమవుతాయి.

మహాత్మా గాంధి రాజకీయ సాధనా సత్యపు

(మిగతా 3 వ పేజీలో)

ప్రత్యేక తెలంగాణా

కేంద్ర నాయకుల వైఖరి: శ్రీ లక్ష్మణ్ వివరణ

హైదరాబాద్, అక్టోబరు 3 : తెలంగాణా ప్రాంతీయ సంఘ ప్రతినిధివర్గంతో చర్చలు జరిపిన సందర్భంలో కేంద్ర నాయకులు ప్రత్యేక తెలంగాణాకు విముఖత చూపారంటూ పత్రికలలో వెలువడిన వార్తలు యదార్థం కాదని, ఆ వార్తలు అపోహలపై ఆధారపడి వుంటాయని శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

తను నిన్న ఉదయం, హైదరాబాద్‌కు బయలుదేరబోయేముందు ప్రధాన మంత్రిని కలుసుకున్నానని, తెలంగాణా సమస్యకు సంబంధించి ఎటువంటి ప్రతిపాదనచేసినా, దాని యోగ్యతా యోగ్యతలకు గురించి బహు జాగ్రత్తగా పరిశీలించ వలసి ఉంటుందని మాత్రము అని స్పష్టంచేశారనిశ్రీలక్ష్మణ్ చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు సమస్యను పరిష్కరించడం కాదని ప్రధానమంత్రి తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చెప్పినట్లు పత్రికలలో వార్త వెలువడింది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు అంగీకరించడం సులభ సాధ్యంకాదని కేంద్ర నాయకులు అభిప్రాయపడుతున్నమాట నిజమేనని, వీలైనంతవరకూ రాష్ట్ర విభజన జరగకుండా చూడాలన్నదే వారి ఉద్దేశ్యమని శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎటువంటి నిర్దిష్టమైన అభిప్రాయాలు, అరమరికలు లేకుండా చెప్పాలనుకున్నవారు కేంద్ర నాయకులతో చర్చలకు ఇష్టపడ్డారంటే, కేంద్ర నాయకులు కూడా అదే విధమైన వైఖరితో చర్చలు జరుపుతారని తాము ఆశిస్తున్నామనిఆయన అన్నారు

తెలంగాణా సమస్యను చర్చించడానికి త్వరలో జరుగనున్న పార్లమెంటరీ బోర్డు సమావేశం గురించి శ్రీ లక్ష్మణ్ ప్రస్తావిస్తూ, తెలంగాణా సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలని వారుకులకు విజ్ఞప్తి చేస్తున్నాము. అలా ఒక పరిష్కారం కుదిరకపోతే, నాయకత్వం మార్పుకు, తెలంగాణా సమస్యను నుడిపెట్టి బేరమాడటానికి తెలంగాణా ప్రజలు సిద్ధంగా లేరన్నది గ్రహించాలని ఆయన స్పష్టం చేశారు.

దినఫలం

మూల వ్యవహారాలకు : అక్టోబరు 4 శనివారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 5 ఆదివారం ఉదయం గం. 8.17 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

వెండితెర అక్కరలేకుండా ఖాళీ జగాలలో ప్రదర్శింపబడే సినిమా!

వెండితెర అక్కరలేకుండా ప్రదర్శింపబడే సినిమాలు త్వరలోనే తయారయ్యే అవకాశాలు కానవస్తున్నాయి.

ఒక సోవియట్ భౌతిక శాస్త్రవేత్త యీ మహత్తర ప్రక్రియను సాధించే ప్రయత్నంలో యింటువంటి కృతకృత్యుడైనాడు. అతనిపేరు ఎస్. కాకినాష్విలి. ఇతడొక బొమ్మల సినిమా తయారు చేశాడు.

ఇందులో బొమ్మలాట రెండు పరిమాణాలు గల తెరమీదనుక, పూర్తిఖాళీజాగాలో మూడు పరిమాణాలలో ప్రదర్శించటం అనే నమోదుయోగ్యాన్ని అతడు సాధించాడు.

ఈ శతాబ్దారంభంలో చలనచిత్రాలలో లాగా ఎలక్ట్రిసిటీ ఎవరు పాడ్యములు కున్నారు. ఇప్పుడు సినిమా స్క్రీను "ఇదీ నూనా అనిపిస్తా తీయలం లేదా? కొన్నాళ్లకు ఎలుగుంటే తెలిసేకుండా కేవలం మూడు పరిమాణాల బొమ్మలు ఆడటం కొత్త ప్రక్రియ ఒకటి తయారు కావటం సాధ్యమేనా.

సోవియట్ యూనియన్‌లోని రెండవ సంస్థలో యిటీల తొలి ప్రయత్నం అక్కగింది. కీలుబొమ్మల ఆధారంగా తీసిన ఈ సినిమాను ఎట్టి రెండు పరిమాణాలు అవసరంలేకుండా ప్రదర్శించారని యూనివర్సిటీ అనే పత్రిక వ్రాసింది.

ఫిజిసిస్టు త్రీ కాకినాష్విలి—హోలోగ్రాఫీ అనే శాస్త్ర విభాగం ప్రతిపదికగా యీ నవీన ప్రక్రియను సాధించాడు.

"హోలోగ్రాఫీ లో ఫోటోగ్రాఫీలో లెన్సు(కటకము)లు అక్కరలేదు. ఫ్లాట్‌గా లెన్స్‌లెస్ (లెన్సు లేకుండా) ప్రక్రియతో "సిద్ధపరిచినట్లు అవకాశాలున్నాయన్న నిశ్చయం 20 సంవత్సరాలక్రితమే పుట్టుకొచ్చింది. పాంగేరియర్ ఫిజిసిస్టుగా ఒక అనే అనుభవం ఉంది సాధ్యమైనది. అయితే యీ సినిమా మామూలు తీరాలు పనిచేస్తు "త్రిమితీయ యుక్తం పూర్తి. "ఇదంతా ఇదే యంలో ప్రత్యేకాలు సమాధి ఒక నిర్మిత జూలంగో మామూలు పరిమాణాలు (త్రీడైమెన్షనల్) చిత్రం నిర్మించాలి సాధ్యమైంది.

ఈ ప్రక్రియనోపయోగించటం మామూలు కొంచెం క్లిష్టమైనదే అయినప్పటికీ గీతలతో కీలుబొమ్మల ప్రతిరూపాలను మామూలు కొలతలలో (అనగా సాధారణ ఎత్తు లోతు) ప్రదర్శించటం జరిగింది.

బొమ్మల స్థానే మనుషుల చిత్రాలు యీ విధంగా ప్రదర్శించటానికి గల అవకాశాలు ప్రయత్నిస్తున్నారు. అలా అయితే అది బహు ఆసక్తికరమైన ప్రక్రియ.



'దొక్కుపిడుగు'లో విజయలలిత

మెరె హస్బెండ్ మెరె దోస్త్

అనిత చిత్రతారనివద్ద మెడలోనా పని చేస్తున్న సంపన్నురాలు. సునీల్ ఆమెను ప్రేమిస్తాడు. కాని ఆమెను, ఆమె సంపదను ఆశించిన అజిత్ అనే వ్రతిబంధకాలు కర్తస్తాడు. చివరకు సునిల్‌తండ్రిని అనిత తండ్రి హత్య చేశాడని చెబుతాడు. కెలుసుకుని విడుదలయిన అనిత తండ్రిని రైల్లో వస్తుండగా ఎవరో హత్య చేశారు. అతని వద్ద సునీల్ పోటో కనిపిస్తుంది. సునీల్ సునీల్ హంతకుడా లేక మరెవరు? రివిట్ ప్రొడక్షన్స్‌వారు అమర్ కుమార్ దర్శకత్వంలో శర్మిలాటాగోర్, ధరేంద్ర, మనోరాజి, అరవిందదేవ్, వోంప్రకాశ్, నిగార్ సుల్తానా ముఖ్యులు వారితో నిర్మించిన శుభ్ మిల్ కలర్ హిందీచిత్రం "మెరెహస్బెండ్ మెరెదోస్త్, క్రమంచిత్రం కథాంశమిది పాటలు మజ్రూకి, మాస్టర్ రాజేంద్రసింగ్ బెడి వ్రాయగా చక్కని సంగీతాన్ని సమకూర్చినది లక్ష్మీకాంత్ ప్యారీలాల్.

గయోపాఖ్యానం నాటకప్రదర్శనం

శ్రీ నటరాజ కళామందిరి, విజయవాడ వారి ఆధ్వర్యంలో విజయవాడలోని రైల్వే మిల్లర్సు టౌన్‌లో శ్రీ కనకదుర్గా ఆర్టిస్టు అసోసియేషన్‌వారు ప్రదర్శించిన గయోపాఖ్యానం నాటకం బహుజనాన్ని ఆకర్షించింది. ప్రఖ్యాత నాటకకర్త కీ. శే. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారిచే రచింపబడిన యీ నాటకం ప్రదర్శించటంలో పాల్గొన్న నటులు చాల మంది ప్రసిద్ధులే. నాటక కళలో యీ నాటకవారిలో సిద్ధహస్తులే.

కురుక్షేత్ర నాటకంలో కృష్ణపాత్రధారిగా పేటి నటులుగా పరిగణింపబడుతున్న శ్రీ పీసపాటి నరసింహమూర్తి యీ నాటకంలో కూడా శ్రీ కృష్ణపాత్ర నిర్వహణలో ఘనత వహించారు. అర్జునుడు శ్రీ వేమూరిరామయ్య నటనలో సమర్థుడనిపించుకున్న వేషంలో ధర్మరాజు, భీముడుగా కనిపించారు. గయుడుగా శ్రీ పాతూరి రామకృష్ణమూర్తి, ధర్మరాజుగా శ్రీ కందుకూరి చిరంజీవరావు తమ తమపాత్రలను సమర్థతంగా నిర్వహించారు. భీముడు శ్రీ వైదేహి శ్రీరామమూర్తి, మనుడుగా శ్రీ మేక్ చిలమీరా నవదేవుడుగా శ్రీ తంగిరాల శ్రీరామమూర్తి, బలరామ, కవుశికులుగా శ్రీ కె. రంగరామానుజాచార్యులు, పుష్పదంతుడుగా శ్రీ ఎ. రామకోటేశ్వరరావు వారదుడుగా శ్రీ పి. వెంకటస్వామి నాయుడు అక్రూరుడుగా శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు చిత్రరేఖ, సుభద్రగా శ్రీమతి సూర్యరత్నసుమారి నటించారు.

ధర్మపత్ని

ప్రసిద్ధి తన విడాకులంతరం కోరుకొనే తొలికోరికలు—మాధుర్యాన్ని ఆశించటం. అదికర వైన లోటు ఆమె ప్రేమక్కడివేదుకుడటం. మూడవ వైద్యుడుండడ అప్పటికే పతి వ్రతురాలే? రెండో లాస్ కంపెనీవారు నిర్మిస్తున్న "ధర్మపత్ని సాంఘిక చిత్రం పూర్తయింది. కిశోర్‌కుమార్ సన్నివేశాలు తీస్తున్నారు. మీ నవాబుగారెడ్డి రచించిన "కాకమ్మా కబుర్లు కథకు మాస్టర్ మార్కండ్—నానాంది వివ్వబడే మాకేంతో మార్కండ్ అనే ప్రతిభావంతుడు సీతాన్ని అగ్నిదేవికి ముద్దులొలికే అమాయకపు పిల్లలతో ఒక పన్ని చేసంలో చిత్రీకరించారు. యస్. రాజేశ్వరరావు ఆరు మధుర గీతాలకు సంగీతాన్ని సమకూర్చారీచిత్రంలో. సినిసెట్టి సంభాషణలు ప్రత్యేకతను చూపుతున్నాయి. హీరోగా యీ చిత్రంలో ప్రత్యేక మనస్తత్వంతో, విభిన్న పాత్రలో కనిపిస్తాడు. బి. వీ. సుబ్బారావు దర్శకుడు.

'మనుమలు మహారాలి'లో కాంచన, శారద

'అగ్నిపరీక్ష'లో రామారావు, రాజశ్రీ

'సిపాయి చిన్నయ్య'లో జగ్గయ్య, వండిరీబాయి, భారతి

ముద్దులు, నగ్నదృశ్యాలు అవాంఛనీయం

—సందర్‌లాల్ సహాతా పకటన

'భారత దేశంలో అనేక రాలుసంలో ఒక ముఖ్యమైన సంస్కృతి, సంప్రదాయం ఏదా వున్నదో అలాగే ఇదేదు దేశంలోని చలన చిత్రాలు మనదేశంలోనే గాక నిజానికి యావదా ఒక ఆదర్శమైన స్థానం వుంది తప్పితిరో ఖోస్లా కమిటీవారు మన చిత్రాలలో ముద్దులను, నగ్నదృశ్యాలను అనుమతించి కేంద్ర ప్రభుత్వానికి తమ సిఫారసులను అందజేశారు. మన సినిమా పరిశ్రమ ఇవన్నీ యుక్తిగా సాధించగలదన్న ఆశాభావం ఏర్పడుతున్న యీ తరుణంలో మన చిత్రాల్లో ముద్దులను, నగ్న దృశ్యాలను ప్రవేశపెట్టటం అవాంఛనీయం, అని సినిమా పెడ్ సెన్ లవ్ ఇండియా అధ్యక్షులు, మద్రాసు, నగరవు ఫిరోక్, ప్రముఖ నిర్మాత—ఎడిటర్ సారులు అయిన శ్రీ సుందర్‌లాల్‌సహాతా గుటీలనే ఒక పత్రిక ప్రకటన చేశారు.

ఈ అంశం గురించి వివరిస్తూ, 'ఖోస్లా కమిటీవారి యీ సిఫారసులు పార్లమెంటులో ఆమోదింపబడి, చట్టంగా రూపొందబడినంతరం, దీని ప్రభావం మన చలన చిత్రాలపై ఏలా వుంటున్నదన్న సందేహం మాకు లేక పోలేదు. నిర్మాతలందరి మీద యిదొక గురుతర బాధ్యత అవుతుంది. తమకు ప్రభుత్వం యీవిధంగా యిచ్చే స్వాతంత్ర్యాన్ని ప్రతినిర్మాత ఎంతో జాగ్రత్తతో, మెలకువతో వినియోగించుకోవాలి. ప్రణయ సన్నివేశాల చిత్రీకరణలో, ప్రణయ గీతాలతో చిత్రనిర్మాణంసాగించే సమయంలోను అవసరమైనన్ని ముందు జాగ్రత్తలు వహించాలి. అలా జరగని పక్షంలో మన చిత్రాల్లో ఇంతకాలంగా శ్రద్ధతో కాపాడబడుతున్న ప్రమాణాలు ఒక్కుమ్మడిగా పతనం చెందవచ్చు అని హెచ్చరించారు.

భారతదేశంలో తయారవుతున్న చిత్రాల్లోని నగటు ప్రమాణాలు పట్ల సహాతా పర్యం వెలిబుచ్చారు. అంతేగాక, అధ్వాన్నత అంతగలేని మన దేశంలో 'సినిమా నేరి ఒక సుఖ్యసాధనంగా రూపొందింది, సామాన్య పౌరుల్లో, సాధ్యమయినంతవరకు విద్యాధ పంచుల్లో చేయటమేగాక, అతనికి ఉపయోగపడుతుంటే చిత్రాంతిని వివోదాన్ని కూడా కలుగచేసి "సినిమా అనేదిప్రతి వ్యక్తి జీవితంలోను పరిణమించిన ఒక అంతర్భాగంగా తయారయింది అని పిలిం ఫెడరేషన్ అధ్యక్షులు వివరించారు. పిలిం పరిశ్రమ బహుముఖంగా పెరిగిన్నప్పుడు వగతియేయించుటకు ఒక నిజమైనదనిపించిన పేర్కొన్నారు.

భారతీయ చిత్రాలు ప్రదర్శించబడే వివిధ దేశాల్లో పిటీకిగల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, విదేశీయుల దృష్టిలో ఇండియా విలువను ద్విగుణీకృతం చేయడానికి యిప్పటి చిత్రాలు బాగా తోడ్పడ్డాయని ఆయన అన్నారు. ఇందుకు కారణ భూతమయిన నిర్మాతలను, దర్శకులను, కళాకారులను అభినందిస్తూ యింకా ముందుముందు భారతీయ చిత్రాలు ప్రపంచంలోని దేశాలన్నింటిలో ప్రదర్శించబడేందుకు మన దేశంలోని ఎక్స్‌పర్ట్ కాంట్రోలేవన్ వంటి సంస్థలు కృషి చేయాలనిఆయన సూచించారు. ప్రత్యేకించి తెలుగు చిత్రాలు యితర దేశాల్లో ప్రదర్శింపబడి, వ్యాపార రంగంలో కృషి సాగించే శుభముహూర్తం తాము ఎదురు చూస్తున్నామని శ్రీ సుందర్‌లాల్ సహాతా తెలిపారు.

ఫింకౌన్సిల్

ప్రభుత్వం రూపొందించాలని భావిస్తున్న "ఫిలింకౌన్సిల్ గురించి ప్రకటిస్తూ యిలాంటి వ్యవస్థ ద్వారా సినిమా రంగానికి సరికొత్తగా అమూల్యమైన ప్రయోజనాలున్నాయని ప్రభుత్వం తరచుగా చెపుతున్నదనీ, అదే గమనార్హమైనదనీ అయితే తాము "ఫిలింకౌన్సిల్ నిర్మాణాన్ని తిరస్కరించటలేదని, ఆయన అన్నారు. ఏమయినా సినిమా రంగానికి ఒక విధమైన "సెల్ఫ్ రెగ్యులేషన్ వాలా అవసరమని, దీనివలన యీ రంగంలో ఒక నవ్యమైన క్రమ శిక్షణ ఏర్పడి అన్ని వర్గాల వారికి ప్రయోజన కారికాలటమేగాక, ఉత్తమ చిత్రాల నిర్మాణానికి పూంబాటలు వేస్తుందన్నారాయన.

సంభాషణలు శ్రీ ఆచార్య ఆత్రేయ రచించారు. పి. నారాయణరెడ్డి, ఆత్రేయ, ఆరుద్ర కలాల్లోంచి ఉరికిన 7 పాటలకు సంగీత దర్శకుడు పి. ఆదినారాయణరావు సంగీతాన్ని సారిగారు.

మనుమలు మహారాలి

ఒకప్పుడు ముందు, దగా కుడి యెడమల ఉన్న యీ పవిత్ర భారతదేశంలో— ఒక్క యీ దేశమే ఏంతోండి పాడు ప్రపంచమంతా అలాగే ఉంది— అర్థిక వ్యత్యాసాలను ఏ 'యిజమ్'మో తగ్గించ లేక పోగా — అవి వైషమ్యాలకు గురయ్యి పరిణతపడ్డాక పోతున్న దశలో యీతత్వాన్ని కథకు ఎత్తుకుని జీవనాలను కథ పాత్రలను సృష్టించుకుంటే అప్పుడు వాటికి ప్రాణం కథకు రసవత్తరమైనకలుగుతుంది. అదనే మనుమలు మహారాలి కథను చేశారు. దాన్ని నిర్మాతలు తీశారు.

మనుమలు మహారాలి లో నేటి సమాజంలోని పెట్టుబడిదారీ, కార్మిక వర్గాల మధ్య గల వర్గవైషమ్యం ప్రాతిపదికగా అల్లిన కథ. దిగ కల సెంటిమెంటల్ యితి వృత్తం ఉన్నది. గొప్ప ఎక్స్‌పోజర్ గల యీ చిత్రం ఆద్యంతం చాలా touchy గా ఉంది. కార్మికుల్యాన్ని గాక యీ వర్గ వ్యత్యాసాలను వైషమ్యాలను, ఆధునిక సామరస్యాన్ని కారుణ్యంతోలో చెప్పుకు పోయిన మనుమలుమహారాలి చిత్రంలో సంతలవాత్మకమైన గుణం ప్రేక్షకుని చివరి కంటా ఉద్రేకంగా తగులుగా చూడ జేస్తుంది. నిజం చేదుగానే వివిత్రంగాను కూడా ఉంటుంది. ఈ చిత్రం ముగింపు ప్రేక్షకుని ఆలోచింపచేస్తుంది. నిజానికి యిలా ఒక స్త్రీ మానవికంగా ప్రమగ్గి భౌతికంగా పవమాంలోని కుళ్లుకు లొంగలేక పిల్లలకు దేహం పెట్టిన సంఘటనలు పత్రికలలో పనం చూస్తాం టాం—అయితే అవర్ధ సెంటిమెంట్ గల్ట్ పరికించగల వోసిక లక్కువ. ఈ చిత్రం కదలాంటిదే ఉండక పోయినప్పటికి యిలాటి స్పందియ నిదారకమైన, పవిత్రమైన యిలాటి ఎక్కువగా ఉన్న గాథ సేద ఉండక పోదు.

'విజయ నిజంగా ఆ పేరును పరిపూర్ణంగల అవాయకమైన గొప్పదనం పిల్లలు తండ్రి సర్వనారాయణ, లక్ష్మీ భారతి అగ్ర స్థానములగా పంచవార ఫ్యాక్టరీ యజమానులు. వీరిద్దరు తాము త్రవ్వుకున్న గోతిలో తానే పడతారు.

దొక్కుపిడుగు పనంతునిగా కాంతారావు, అతనికి భార్యగా రాజనాల పోటాపోటీగుపడి నటించారు.

రాజశ్రీ,విజయశ్రీలుకొన్నిచక్కని సన్నివేశాలు చేశారు. చిత్రం మొత్తం మీద "సెక్సు అప్పీల్ గా విజయలలిత ప్రేక్షకులను మెరిపించగా ఆకర్షించగలదు. సత్యనారాయణ రాజశేఖరరెడ్డి, శ్రీరంజని, కాశీనాథ్‌తాతా, నాగభూషణాదులు తమ తమ పాత్రలను నిండుగా పోషించారు. రాజబాబు, మీనా కుమారి హాస్యం అందించారు.

మహారాణి కథకు పాటలు మాటలు మీనా తయారు చేయగా, కోదండపాణి సంగీతం నిచ్చారు. మాధవన్ భళే భళే స్టంట్లు పెట్టగా బి. నారాయణరావు నాగకన్యలు, రాకుమార్తెలు చిత్రనిర్మాణమైన దుస్తులు తయారు చేశారు. దర్శకుడు జి. విశ్వనాథం. నవభారత్‌కంబైన్స్ సంస్థవారి యీ జానపద చిత్రానికి జానపద చిత్రానికి ఉండవలసిన హంగులన్నీ వున్నాయి. వింతలు మాయలు అనేకహంగులు యీ చిత్రం కష్టజీవుల శ్రమానంతరం వారికి తగు కాలక్షేపాన్ని, వినోదాన్ని యివ్వగలదు. నిర్మాతలు పి. ఎస్. ప్రకాశరావు, పి. సుధాకరరెడ్డి పూర్ణాంధ్రాలు విడుదల చేశారు.

— క్రిటిక్

అమ్మకోసం

అధికాత్మ దిగువ్రదేశంలోని తల్లిదండ్రులవై చిన్నప్పటి ఎదురైన పెద్ద కొడుకు దివికి తన అమ్మకోసం చిన్నప్పటి లోంచి చేసుకై హత్తుకు చేసుకుని దగిలగాడు సరిగా నందంగా! తన ప్రేమించిన ప్రియురాలని తన అమ్మకోసం కాదన్నాడు పోలీసు ఉద్యోగి అయిన చెల్లెలికి ఉత్తమునుడుగా. ఉత్తమనుల మధ్య మనుషులాన్ని యిలాంటి సన్నివేశాలతో కూడా చూపించిన చిత్రం నిర్మించదగ్గదాన్ అమ్మకోసం.

చిత్రంలో ప్రధాన పాత్రధారులు అమ్మ అంజలి, కృష్ణ, కృష్ణంరాజు, విజయనిర్మల, రేలంగి (మాతల నటి) పద్మశ్రీ నాగయ్య, గుమ్మడి, రమణారెడ్డి, ధూళిపాళ, పి. నాగభూషణం రాజబాబు ప్రభృతులు నటించారు.



'కర్పూరహారతి'లో కృష్ణ, వాణిశ్రీ

వెజయ తీపూల నిష్క్రమణ వార్త

[illegible] ఈ సంవత్సరం [illegible] ఆశించి [illegible] సినిమా రంగం నుంచి విష్ణు [illegible] వదలుతుల బయల్దేరాలు.

నైరుయిరిమాల పద్మయుగా ఈ సంవత్సరం ఇండియా [illegible]. [illegible] ఏలా ఏ ఆధారం లేదని ఖచితంగా చెప్పేది. కాగా భారత్ సోవియట్ ఉమ్మడి సహ చిత్రం ఒక దానిలో నాయిక పాత్రను ధరించాలని తాను ఉబలాట పడుతున్నదని ఆమె చెప్పింది.

నైరుయిరిమాల సోవియట్ సినీ ప్రేక్షకులకు చిరపరిచితమైనదే. ఆమె నటించిన సైనికుడు, న్యూఢిల్లీ, గంగా—జమున, పంగం చిత్రాలు పలు పోటీ సినిమా థియేటర్లలో పదేపదే ప్రదర్శ [illegible].

'మేరేహస్బెండ్ మేరేదోస్త్'లో ముంతాజ్, మర్మిలా

దాని మీద
జాన్సన్స్*
బెల్లడొనా ప్లాస్టర్
అంటించండి
వెంటనే ఉపశమనము కలుగుతుంది!

నీవు వాస్తు,
ఎదిగే తుమువులు,
కండరములలో పట్టు,
నందులలో నొప్పు,
వీటికి అత్యుత్తమమైనది

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్ అంటించటము తేలికగా వుంటుంది. దానిని చేతి యేమనక్కర లేదు, చేత గుడ్డ మీద పట్టించనక్కర లేదు. దాని మీద స్వస్థ ప్లాస్టర్ కాగితమును తీసి, బాధగల భాగము మీద ప్లాస్టర్‌ను అంటించండి. బెల్లడొనా ప్లాస్టర్ వెంటనే చేసే నివారణ కలిగిస్తుంది, హాయి నిస్తుంది! ప్లాస్టర్ మీద వున్న రంధ్రముల వలన చర్మము మీద గాలి తగులుటకు వీలుగా వుంటుంది.

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్‌ను ఎల్లప్పుడూ ఉండ్లో సిద్ధంగా వుంచుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
30 పోర్టెడ్ స్ట్రీట్, బొంబాయి-28

*ట్రేడ్ మార్కు

గాంధీ స్మారక నాణెములు, లోట్లు

రాష్ట్రపతి వి. వి. గిరిచే విడుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : మహాత్మా గాంధి శత జయంతి సందర్భంగా ఆయన స్మృత్యర్థం జారీ అయిన నాణెములను, తపాలా లోట్లను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న విడుదల చేశారు.

ఈ మాతన గాంధి నాణాలలో కొన్ని, ఆయన జీవితాన్ని, మహాత్ముని జీవితాన్ని, ఆయన జరిపిన కృషిని సూచించగలవన్ని ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తంచేశారు. అప్పటికి మానవ జాతి గాంధిజీ ప్రబోధాన్ని అవగాహన చేసుకోవచ్చునని, ఆయన నడు జాతీయమైన మనం దానిని ఇంతవరకు అర్థంచేసుకోలేకపోయామనీ కూడా ఆయన అన్నారు.

యుద్ధం, మానవుడు తోటిమానవుని దోచుకునే పరిస్థితి లేని ప్రపంచానికి గాంధిజీ సందేశం అవసరంలేక పోవచ్చునని, అంతే అంతవరకూ "ఈ నాణెములు మానవ జాతికి ఆయనను జ్ఞాపకంచేస్తూండగల వనీ రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

పురాతన వస్తువులలో దీర్ఘకాలం నిలిచే నాణెములనీ, ప్రాచీన సామ్రాజ్యాల చరిత్రను కనుగొనడంలోనూ, కాల గర్భంలో కలిసిపోయిన జాతుల ఇతిహాసాలను తెలుసుకొనడంలోనూ అవి ఉపయోగపడ్డాయనీ, విన్నరించబడిన భావనలను ఆవిష్కరించేందుకు, ప్రాచీన గ్రంథాల రహస్యాలను వెల్లడించేందుకు కూడా అవి తోడ్పడ్డాయనీ రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇలాంటి స్మారక కరెన్సీ నోట్లు విడుదల చేయడం ఇదే ప్రథమమనీ గతంలో రెండుసార్లు స్మారక నాణెములను విడుదల చేయడం జరిగిందనీ కూడా ఆయన తెల్పారు. ఇప్పుడు విడుదల చేయబడుతున్న పది పరూపాయల నాణానికి మన దేశం వాణాల చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యం కలదన్నారు.

విజ్ఞాన భవనం ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, పలువురు కేంద్ర మంత్రులు, విదేశీ ప్రముఖులు హాజరయ్యారు.

ప్రత్యేక తపాలా బిళ్లల విడుదల

గాంధిస్మారక మ్యూజియంలో ఏర్పాటైన ఒక కార్యక్రమంలో గాంధి స్మారక తపాలా బిళ్లను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న విడుదల చేశారు.

ఈ తపాలా బిళ్లల మొదటి సెట్టును శ్రీ ఖలీ అబ్దుల్ గఫార్‌కు రాష్ట్రపతి సమర్పించవలసిందిగాని ఆయన యీ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.

—:o:—

విజయవాడ, అక్టోబరు 3 : సి. పి. ఆర్. మున్సిగల్ హైస్కూలు ఉపాధ్యాయుల సంఘం ఇటీవల శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై, సంఘ మాజీ కార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములు సేవను ప్రశంసిస్తూ తీర్మానించారు.

రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ గిరిని 14 పెద్దబ్యాంకులను జాతీయ చేసిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ మరో తీర్మానం చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ ఎ. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బాపూజీకి ప్రపంచ జోహార్లు

(1 వ పేజీ తరువాయి)

వారు ఏర్పాటు చేసిన ఈ సభలో భారత రాయబారి డాక్టర్ ప్రేమకిర్పాల్ ప్రసంగిస్తూ నేటి సమస్యల పరిష్కారానికి గాంధిజీ సూత్రాలెంత ఉపయుక్తమైనవో వివరించారు.

మాంటెవిడో

మాంటెవిడో : ఇక్కడొక వీధికి గాంధిజీ పేరుపెట్టారు. జాతీయ గ్రంథాలయంలో మహాత్ముని జీవితాన్ని గురించి తెలిపే ప్రదర్శన ఒకటి ఏర్పాటయింది.

సింహళంలో

కొలంబో : మహాత్మా గాంధి శత జయంతి సందర్భంగా నిన్న సింహళం లంతా బహిరంగ సభలు, విహారాలలో దేవాలయాలలో, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

దవుత్య ప్రతినిధులు, వివిధ పక్షాల అధినేతలు సుమారు 50 వేల మంది హాజరయిన బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేలు ప్రసంగిస్తూ ప్రపంచం భవితవ్యాన్ని తీర్చిదిద్ది, క్రామన్ ఇనుక తిప్పేరీద పాద ముద్రలు వదిలి పోయిన కొద్ది మందిలో గాంధిజీ ఒకరని జోహార్లర్పించారు.

సమాజ నాయకులకు గాంధిజీ జీవన సిద్ధాంతాలలో శిక్షణ ఇవ్వడం కోసంఇ అయిదు లక్షల రూపాయల ఖర్చుతో ఒకకేంద్రాన్ని నెలకొల్పుదానికి అఖిల సింహళ గాంధి శత జయంతి సంఘం నిర్ణయించింది.

టోక్యో

టోక్యో : గాంధి శత జయంతి సందర్భంగా మహాత్ముని జీవితాన్ని గురించి, కృషిని గురించి తెలిపే చలన చిత్రాల ప్రదర్శనలు టోక్యో, క్యోటో, కోబ్ నగరాలలో జరిగాయి. బహిరంగ సభలు కూడా జరిగాయి. టోక్యోలో ఏర్పాటయిన సభలో బహుళ పండితులు, ఉపాధ్యాయులు, ప్రముఖ జాపనీస్ వాఙ్మయవేత్తలు, భారత రాయబారి ప్రభృతులు హాజరయి మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించారు.

గాంధిజీపై టెలివిజన్‌లో కూడా చిత్రాలు చూపించారు.

రంగూన్

రంగూన్ : మహాత్ముని గురించి, కృషి గురించి బర్మా ప్రభుత్వం ఒక ప్రదర్శన ఏర్పాటు చేసింది. ప్రముఖులు గాంధిజీ గురించి ప్రసంగాలు చేశారు.

గాంధిజీ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాల పట్ల లెఫ్టినెంట్ కర్నల్‌కోల్ హ్లాం వెలిబుచ్చారు.

కియో

కియోటో : ఆకర్ రిపబ్లిక్ సాంస్కృతిక శాఖ, భారత రాయబారి కార్యాలయంవారు ఒక సభను ఏర్పాటుచేసి గాంధి జయంతి జరిపారు.

గాంధి శత జయంతి సందర్భంగా కళాపాలా బిళ్లను ప్రభుత్వం విడుదలచేసింది.

విజయవాడలో మధుగార్డెన్‌లో గాంధిజీ చిత్రపదర్శన ఏర్పాటుచేయబడింది. ఈ ప్రదర్శనోత్సవంలో పాల్గొన్న శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మానికొండ సత్యనారాయణ కాట్రగడ్డ మధుసూధనరావు, కాట్రగడ్డ వరదయ్యగారలను ఇందు చూడవచ్చు.

ప్రజలకు అన్నివిధాలతోడ్పడగల పార్టీ కాంగ్రెసు ఒక్కటే

గడివాడ ఉపఎన్నికలో సుబ్రహ్మణ్యంను గెలిపించాలని మంత్రి శ్రీ జలగం విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, అక్టోబరు 3: పదిసంవత్సరాల క్రితం తెలుగువారు మద్రాసు, మైసూరులు తెలంగాణాప్రాంతాలలోఉంటూభా ప్రావయుక్త రాష్ట్రాలక్రింద ఆంధ్రరాష్ట్రం శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగంతో ఏర్పాటు చేసుకుని లబ్ధా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసుకున్నాము. గత ఆరు, ఏడు నెలలుగా కొందరు స్వార్థపరులు ప్రత్యేకతెలంగాణాపేరుతో,బస్సులదహనం,పోలీసు కాల్పులగు అరాచకములు హైదరాబాద్, వరంగల్లు ప్రాంతాలలో చేస్తున్నారు. యిటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము దాష్ట్యములేకుండా కఠిన చర్యలు తీసుకొంటున్నది. యిటువంటి పరిస్థితులలో యీ గుడివాడ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్నేని సుబ్రహ్మణ్యం గారికి మీ వోటు వేసి రాష్ట్ర సమైక్యతకు దోహదం చేయవలసినదని రాష్ట్ర హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న గుడివాడ సెంటరులో ఎన్నిక సందర్భముగా కాంగ్రెసు వారు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ కటారి సత్యనారాయణరావు మాట్లాడుతూ ఎట్టణంలో కాంగ్రెసు వాదులు గ్రూపులు, అంతరాత్మ పార్టీవారు ఉన్నారని అనుకొంటున్నారని, వ్యక్తులమధ్య విభేదాలుఉన్నా పార్టీ సిద్ధాంతాలకు అందరూ కలసి పనిచేస్తున్నామని అన్నారు.

మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు అయినా అభివృద్ధి లేదని కొందరు లభిప్రాయ పడుతున్నారని, అసలు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎన్ని ప్రాజెక్టులు,విద్యాధికులు, పరిశ్రమలు మొదలైనవి ఉన్నవో అప్పటికి యిప్పటికి పోల్చిచూస్తే అభివృద్ధి అనేది తప్పక కనబడుతుందని, యీనాడు జనవంతునికన్నా పేదవారు అభివృద్ధిచెందుటకు అవకాశమున్నదని, యిటీవల శ్రమతిఇందిరాగాంధి బ్యాంకులు జాతీయంచేసి, సుమారు 400 కోట్ల రూపాయలను 14 బ్యాంకుల సొమ్మును ప్రజల సొత్తు చేశారని తద్వారా చిన్నచిన్నకర్షకులకు అప్పులివ్వటం, పరిశ్రమదారులకు, చేసినవారికి ఉపాధి కల్పించటం ద్వారా ప్రజలను పోత్సహిస్తుందని రేపోమాపో దిగుమతి, ఎగుమతి వ్యాపారం, పెద్ద పెద్ద పరిశ్రమలు జాతీయం చేయటం ద్వారా ఏదో కొద్దిమంది చేతులలో ఉన్నసొమ్మును ప్రభుత్వం తద్వారా ప్రజల సొత్తు అయ్యేటట్లు చేస్తుందని అన్నారు.

హరిజనులను ఉద్ధరించటం అనేది ప్రభుత్వము ప్రధానలక్ష్యమని, అసలు గాంధిజీ ప్రధాన ఆశయమని, యీ నాడు ఏ గ్రామములో చూచినా అల్పధిక చదువరులు ఇంజనీరులు, డాక్టర్లు వారేనని, వారి చదువుకు ప్రభుత్వం స్కాలరు షిప్పులు, గ్రాంట్లు ఎన్నో సౌకర్యముల ద్వారా వారిని పోత్సహిస్తోందని, వారి యిండ్లకు నివేశనస్థలములు పంచిపెట్టబడుతున్నదని అన్నారు. వోటర్లకు వోటు అవకాశం కల్పించింది కాంగ్రెసు అని, ప్రతి ఐదు సంవత్సరాలు అయినా ప్రతి వోటరు కష్టసుఖములను, ప్రజలకు సౌకర్యము కలుగ జేయుటకు యీ వోటు సౌకర్యం కలుగు చేయబడిందని, అసలు కమ్యూనిస్టుల రాజ్యం వస్తే నిరంకుశత్వము తాండవించి రష్యా, చైనాలవలె వోటు అవకాశం ఉండదని, వోటరుకు యీ సావకాశం కూడా కలుగజేసింది కాంగ్రెసు ఒక్కటేనని,కాంగ్రెసు చేసే వాగ్దానాలలో కొన్ని వాగ్దానాలు చెల్లిస్తోందని, తతిమా సంకీర్ణ, కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏ వాగ్దానాలు చెల్లించేది లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజలకు అన్నివిధాలా సహాయం చేయగలిగే పార్టీ కాంగ్రెసు ఒక్కటేనని, కాబట్టి వోటర్లు అందరూ ఆ పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీ సుబ్రహ్మణ్యం గారిని గెలిపించవలసిందని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారు మహాత్మాగాంధి [illegible] లో ఒకరని, గాంధి పడిన దండి, [illegible] తరువాత ఆయన పాల్గొని ఎన్నో జైలు శిక్షలు అనుభవించినవ్యక్తిఅని తరువాత సర్వోదయ కార్యక్రమంలో నిమగ్నమై వున్నారని, ఆయన పూర్వమే పార్లమెంటు, అసెంబ్లీ, ఏ పదవి కాంక్షించినాడో కేవలం, దానికి కూడా ఆయన ఆశపడకుండా సర్వోదయ కార్యక్రమంలో నిమగ్నమై వుండగా దురదృష్టవశాత్తు ఆయన కుమార్తె మరణంచిన కారణంగా ఆ భర్తని యీ మూలంగా తీర్చామని,ఆయన అన్ని విధాలా తగిన వ్యక్తి కాబట్టి యీ గాంధి శతజయంత్యుత్సవాసందర్భంగా మీ పవిత్రమైన వోటువేసి శ్రీ సుబ్రహ్మణ్యం గెలిపించవలసిందని కోరారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, పట్టణంలో నియోజకవర్గంలో విభేధాలు లేవని, అందరం కలిసివుండి పనిచేస్తున్నామని, స్వాతంత్ర్యం తరువాత వచ్చిన అభివృద్ధిని వివరించారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కాండుపల్లి కృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీ బుచ్చి రామశేషయ్య శ్రేష్ఠి, శ్రీ కోగంటి రాజ బాబయ్య మాట్లాడారు. శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందం వందన సమర్పణ గావించారు.

న్యాయమూర్తి శ్రీ రామస్వామి

నర్మదాజలాల ట్రిబ్యునల్ అధ్యక్షునిగా నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: నర్మదానదీ జలాల వివాదాన్ని పరిష్కరించడానికి నియమించే ట్రిబ్యునల్ అధ్యక్షునిగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిని ఒకరిని నియమించగలరని తెలియ వచ్చింది.

ఈ సందర్భంలో న్యాయమూర్తి శ్రీ రామస్వామి పేరు ఉటంకించబడుతోంది.

గుజరాత్‌లోని నవగామ్‌వద్ద ఆనకట్ట నిర్మాణానికి మధ్యప్రదేశ్ వ్యతిరేకించడం తోను నర్మదా నది ఎక్కువ భాగం తమ పాంతంలోనే ప్రవహిస్తున్నందువల్లదీని నీరు ఎక్కువగా తమకే రావాలని పట్టుబట్టడం తోను నర్మదా జలాల వివాదం ఆరంభమైనది.

దేశ సమైక్యతా పరిరక్షణకు దీక్ష

ఢిల్లీలో ప్రజల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 3 : రాజధాని నగరంలో వివిధ రంగాలకు చెందిన ప్రజలు నిన్న అనేక చోట్ల సమావేశమై "గాంధిజీ ప్రబోధాలను అనుసరించి దేశస్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడగలమని" ప్రతిజ్ఞ స్వీకరించారు.

విదేశీ వాణిజ్యం, సహకార శాఖలో ఏర్పాటు అయిన సమావేశంలో విదేశీ వాణిజ్య వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రసంగిస్తూ గాంధిజీ ప్రబోధించిన "సేవా భావాన్ని, త్యాగశీలతను" అనుసరించవలసిందని ప్రజల విజ్ఞప్తి చేశారు.

జాతి సమైక్యతా ప్రతిజ్ఞ స్వీకారానికి తంతి తపాలాశాఖ ఆధ్వర్యాన ఏర్పాటైన సమావేశంలో ప్రొఫెసర్ షేర్‌సింగ్ ప్రసంగిస్తూ సమాజంలో సాంఘిక, ఆర్థిక అసమానతను నిర్మూలించవలసిన అవసరతను నొక్కి చెప్పారు.

"స్వాతంత్ర్యం వల్ల కలిగే ప్రయోజనాలు కొద్ది మందికి మాత్రమే పరిమితం కారాదు. భారతీయులందరికీ అవి లభ్యం కావాలి" అయన అన్నారు.

సుమారు 1500 మందికి పైగా రైల్వేసిబ్బంది హాజరైన ఒక సభలో రైల్వేమంత్రి డా. రామ్‌సుభాగ్‌సింగ్ ప్రసంగిస్తూ, ఆచరణలో మనం గాంధిజీ సిద్ధాంతాలను విస్మరిస్తున్నామనీ దానికి అహమ్మదాబాదుఅల్లర్లవంటి సంఘటనలే నిదర్శనమన్నారు. జాతిపిత వంద సంవత్సరాల క్రితం ఈ దేశంలో జన్మించారనీ, సత్యాహింసలనే ఆయుధాలతోఆయన ఒక మహాసామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడారనీ, ఈ నాడు ఆయన ఆదర్శాలను అనుసరించవలసిన అవసరం గతంలోకంటే ఎక్కువగా ఉన్నదనీ వివరించారు. మాజీ రైల్వే మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి కూడా అక్టోబరు 2వ తేదీనే జన్మించి ఉండడం చేత రైల్వేలకు ఇది మరింత పర్వదినమన్నారు.

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

మే నెల 16వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, ఖమ్మంజిల్లాలు బ్రహ్మాండమైన తుఫానుదెబ్బకు గురియైనవని. వర్షాల వరదలు సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. చేలమీది పంటలు చేలమీదనే దెబ్బతినిపోయాయి. విశేష జననష్టం, పశునష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి అనేకమంది నిర్గృహులైనారు. ఈవిధంగా తుఫానువలన బాధ రాష్ట్రాన్ని ఆవరించింది. ఈ బాధితులలోనైనవారికి ఎవరి శాయశక్తిని వారు సహాయం చేయడం మానవీయ ధర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధి ప్రారంభం చేసినది. బాధలో వున్న తోటి మానవులకు తోచినరీతిని సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్రప్రజలేకాక, యావద్భారత ప్రజలుకూడా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మా విశ్వాసం. ప్రతి విరాళము సంపేవారి పేరుతోసహా ప్రకటించబడుతుంది. విరాళాల మొత్తాలను ఆంధ్రపత్రిక కార్యాలయంబుచెట్టి వీధి, మద్రాసు—1కిగాని, గాంధినగరం, విజయవాడ—3కి గాని పంపించవచ్చును.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై "ఆంధ్ర పత్రిక సహాయనిధి" అని వ్రాసి, కేరాఫ్ మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

3—10—69 విజయవాడ కార్యాలయమునకు అందిన విరాళములు :

కె. రంగనాయకులు, బి. ఎ. వాగులపాలెం	10—00
శ్రీవేంకటేశ్వర మిల్క్ డిపో కేరాఫ్ సైనంపాటి మల్లయ్య, కళాపాస్తి	2—00
శ్రీమతి కె. జ్ఞానమ్మ, డోర్ నం. 20—361, అంబారుపేటి, పాతపూరు, అనంతపూరు	2—00
మొత్తం :	1,00,[illegible]1-00

మీ తమా?.. కాదు అవరిమితమే!

లము పరిశ్రమలకు మరియు వ్యవసాయమునకు కావలసిన మూలధనము అవ్వగా ఇవ్వటానికి మావద్ద అవరిమితమైన వనతులు గలవు.

మీ అవసరాలు ఎట్టివైననూ మాతో సంప్రదించండి.

ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
(ఆంధ్ర ప్రదేశములో అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు)
సెంట్రల్ ఆఫీసు:
సుల్తాను బజారు, హైదరాబాదు

కె. గోపాలరావు,
చైర్మన్
యం. వి. సుబ్బారావు,
మేనేజింగ్ డైరెక్టర్

AB

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5667 5926.

గాంధీజీ స్మృత్యర్థం స్వర్ణ పతకాలు

ప్రపంచ దేశాలకు దక్షిణాఫ్రికా భారతీయుల బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 3: దక్షిణాఫ్రికాలోని భారతీయులు గాంధి శత జయంతి సందర్భంగా ప్రపంచమంతటా గల దేశాలకు "స్వర్ణ పతకాలు"ను బహూకరిస్తున్నారు.

దక్షిణాఫ్రికాలోని లేడీ స్మిత్‌లో సనాతన ధర్మసభవారు 24 కాంస్య విగ్రహం బంగారంతో ఈ పతకాలను తయారు చేశారు. వీటి ఒక్కొక్కదాని బరువు 31.10 గ్రాములు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఈ స్వర్ణ పతకాలను బహూకరించడం కోసం శ్రీ ఎ. ఎస్. పిళ్లే నాయకత్వాన నలుగురు సభ్యులు గల ఒక ప్రతినిధివర్గాల ప్రస్తుతం రాజధానిలో వున్నది. పతకాల ప్రదానోత్సవ సభ నేడు జరుగుతుంది.

పనాసన ధర్మసభవారు తయారు చేసిన 25 వేల పతకాలకు ఒక ప్రక్క గాంధిజీ తలబొమ్మ, మరొక ప్రక్క లేడీ స్మిత్‌లోని గాంధిజీ నిలువెత్తు విగ్రహంలో విష్ణుదేవాలయం, బొమ్మ వున్నాయి. నెదర్లాండ్స్ బ్యాంకు ద్వారా వీటిని ప్రపంచమంతటా విక్రయిస్తారు. ఒక్కొక్కదాని ఖరీదు సుమారు 600 రూపాయలు వుంటుంది. భారత దేశంలో స్వర్ణనియంత్రణవల్ల బంగారం దిగుమతి నిషేధం వల్ల, ఈ పతకాలు ఇక్కడ లభ్యం కావు.

పిళ్లే బృందం తెచ్చిన రెండు పతకాలకు కస్టమ్స్ శాఖవారు ఒక్కొక్కదానికి 658.75 రూపాయలు వసూలు చేశారు. ఆర్థిక శాఖ ఒప్పుకొంటే ఈ సొమ్మును తిరిగి ఇచ్చివేస్తారు.

లేడిస్మిత్ లోని విష్ణులయంవద్దగల 9 అడుగుల గాంధిజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి అయిదుగురు సభ్యులతో కూడిన భారతీయ ప్రతినిధివర్గం ఒకటి దక్షిణాఫ్రికా వెళ్లబోతోంది.

ఈ ప్రతినిధి వర్గంలో దేవర్, సి. సి దేశాయ్, ఎస్ నాయుడు, ఇసూర్లాల్, ఎ. ఖనాలు వుంటారు.

స్వర్ణపతకాల విక్రయంవల్ల వచ్చే సొమ్మును దక్షిణాఫ్రికాలో మెట్రిక్ పైచదువు చదివేవారికి ఉపకార వేతనాలు ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

నేపాల్ భారతీయుల సమైక్యతా శపథం

ఖట్మండూ : భారతీయ రాయబార కార్యాలయంలో జరిగిన గాంధిజీ శత జయంతి సభలో ఖట్మండూలోని భారతీయులందరూ సమైక్యతా శపథాన్ని తీసుకొన్నారు.

గాంధిజీ సహధరుడు, ప్రముఖ సర్వోదయ నాయకుడు దాదా ధర్మాధికారి, భారత రాయబారి శ్రీ రాజబహదూర్‌లు మహాత్ముని సందేశమైన సౌభ్రాతృత్వం, అహింస ప్రాముఖ్యాన్ని గురించి మాట్లాడారు. విదేశీ దవుత్య కార్యాలయాల అధినేతలు కూడాగాంధిజీకి శ్రద్ధాంజలి ఘటించారు.

బ్రాజిటౌవలో గాంధీ విగ్రహావిష్కరణ

బ్రాజిటౌవ్ : ఏ హాత్మాగాంధి విగ్రహ

బోధనభాష పునశ్చరణతరగతులు

విజయనగరంలో నిర్వహణ

విజయనగరం, అక్టోబర్ 3: ఇంటర్మీడియెట్ తరగతులలో బోధనా భాష ఇంగ్లీషు నుంచి తెలుగుకు మారనందున పిజిక్సు కెమిస్ట్రీ, కామర్సులలో పునశ్చరణ తరగతులు ఇక్కడి మహారాజా కళాశాలలో హైదరాబాద్ తెలుగు అకాడమీవారు నిన్న ప్రారంభించారు. ఇవి వారం రోజులు సాగుతాయి. అనేకమంది విద్యావేత్తలు పాల్గొంటారు. (స్వ. వి.)

రోజు ఆవిష్కరించారు.

ట్రినిడాడ్, టొబాగోల ప్రభుత్వంవారు గాంధిజీ విగ్రహాన్ని పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో ప్రతిష్ఠించదలచినారు.

విజయవాడ ... శ్రీనివాసలో

బెబిత. షర్మిక్ ఫ్రూడ్ మెహమూద్ ఉర్పాలతో నటించిన గొప్ప చిత్రం!

3 వ వారం

తమ్ముడబ్బాయి కెనాన్ ఫిల్మ్ తో ఈస్ట్‌మన్‌కలర్ సంగీతం శంకర్ జైకిషన్ * ఈస్టిండియా రిలీజ్ MOULIS

తిరుపతిలో విజయవంతంగా నడుస్తోంది !

ఇంకా 3 రోజులు మాత్రమే !!

ఆఖరి అవకాశమును వినియోగించుకోండి !!

ది గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ఆసియాలోకెల్లా బ్రహ్మాండమైనది!

Phone 675

ఇదివరలో మీరు కనీవిని ఎరుంగని అనేకనూతనాకర్షణలతో మిమ్ములను సంప్రమాశ్చర్యచకితులను చేయు ఫీట్సు

రోజూ 2 ఆటలు సా. 6—30, రా 9—45

శని, ఆదివారం మ్యాటినీ 3 గంటలకు



10-10-69 న సా॥ 7 గంటలకు

గూడూరులో బ్రహ్మాండమైన ప్రారంభం !

SUVARNA